ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, అక్టోబర్ 22, 2025 | సంపుటి - 22 | సంచిక 30 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ప్రమోద్ కుటుంబానికి
# అండగా ఉంటాం

- బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ
- అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం
- రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ
- ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ





### రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ
### తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్

**నిజామాబాద్, నినాదం:** ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టే బుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికా రులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టే బుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుం టుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించా రని గుర్తు చేశారు.

▸▸తరువాయి 2లో..

# అమరుల కుటుంబాలకు అండ



- పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా
- విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం
- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి

2



## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

- దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా
- ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్
- ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ



**హైదరాబాద్, అక్టోబర్ 21(నినాదం):** పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పు కోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమె త్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని

▸▸తరువాయి 2లో..

### పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన పొంగులేటి

**ఖమ్మం,అక్టోబర్21(నినాదం):** తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం నుంచి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభయ్యాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ నోటిఫై చేసింది. ఈ నెల 24న నల్గొండ జిల్లాలో పలు సీసీఐ కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీం నెంబర్ 18005995779 ఏర్పాటు చేసినట్లు తుమ్మల పేర్కొన్నారు.



## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే**

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్`2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచే శారు.భారత దేశ స్వాతంత్రానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భం గా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ `2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

2

### తెలంగాణ వ్యాప్తంగా
## ఐదురోజులు మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరి తల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్ప పీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉంద ని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ`వా యువ్య దిశగా కదిలి ఉత్తర తమిళ నాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపిం ది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు న్నాయని చెప్పింది.

### ప్రజల రక్షణ కోసం
## ముందుండేది పోలీసులే

### విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం

### సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక

- పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
- ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
- డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి
- పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నివాళి

వివరాలు 5



## నేటి నుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

- మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ
- విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం

5



**అమరావతి, నినాదం:** నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14`15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు.

## గూగుల్ రాకతో విశాఖకు మహర్దశ

**జగన్‌కు గూగుల్ రావడం ఇష్టం లేదు**

**బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్**

**విశాఖపట్నం, నినాదం:** గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రపంచం మొత్తం మాట్లాడుకు నే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారనుందని బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటే షన్ ఇచ్చారు. మాధవ్ పలు కామెంట్స్ చేశారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మార బోతుందని చెప్పారు.

5 వివరాలు

### భీమవరం డీఎస్పీ
## జయసూర్యపై నివేదిక

**తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం**

**ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన డిప్యూటీ సిఎం పవన్**

**అమరావతి, నినాదం:** భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. పేకాట శిబిరాలు పెరిగి పోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి.











## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోళీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.



## బంగాళా ఖాతంలో అల్పపీడనం

కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

## బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు

**ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం**

**చిన్నకంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం**

**ప్రజారోగ్యం విస్మరించి..బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం**

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్, నినాదం:** పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్ లా మారిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పెండిరగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే.. బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ పాలనకు నిదర్శనమిదీ అని అన్నారు. కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెలల తరబడి పెండిరగ్‌లో పెట్టడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. వాహన అద్దె బిల్లులు హైదరాబాద్‌లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండిరగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు.

కమీషన్లు ఇవ్వడం లేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా అని నిలదీశారు. యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అa`దదె వాహనాల పెండిరగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్‌లు తీసేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పేదల ఆరోగ్యంపై రేవంత్‌కు శ్రద్ధ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని మండిపడ్డారు. శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖానను హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయి, వైద్య పరికరాలు పనితీరు, వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జీతాలు అందుతున్నాయా అని సిబ్బందిని అడగడంతో.. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని తమ కష్టాలను హరీశ్ రావుతో చెప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.

# అమరుల కుటుంబానికి అండ

**హైదరాబాద్,అక్టోబర్21(నినాదం):**

పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో



పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29`06`2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్ఠతను పెంచాం. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్**

**కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్**

హైదరాబాద్, నినాదం: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్కుని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారం కోసం స్టార్ కాంపెయినర్లు

**40మంది పేర్లు విడుదల చేసిన పార్టీ - జాబితాలో మాజీ సిఎం కెసిఆర్ పేరు**

హైదరాబాద్, నినాదం: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ తరఫున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, ముఠా గోపాల్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణా, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

# ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

**మొదటిపేజీ తరువాయి**

నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడిరచారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి. చేతి నరాలు కోసుకుపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. మొదట స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆయనను హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు ఆసిఫ్‌పై సర్జరీ విజయవంతంగా పూర్తయిందని, కొద్ది వారాల్లో ఆయన కోలుకుంటారని తెలిపారు. గత వారం జరిగిన ఈ ఘటనలో రౌడీషీటర్ రియాజ్‌ను నిజామాబాద్ పోలీసులు అక్టోబర్ 17న అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో అతను సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర గాయాల కారణంగా కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ శాఖ, నిందితుడిని పట్టుకునేందుకు పెద్ద ఎత్తున దాడులు చేపట్టింది. చివరికి రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ ధైర్యంగా ఎదుర్కొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం రియాజ్‌ను పట్టుకొని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రియాజ్ మరోసారి పోలీసులు పై దాడికి పాల్పడి ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తర్వాత పోలీస్ శాఖలో ఆసిఫ్ సాహసానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సాధారణ వ్యక్తి అయినా పోలీసుల మాదిరిగా ప్రమాదంలో పాల్గొని నిందితుడిని పట్టుకునేందుకు సాహసం చేసినందుకు ఆయనను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నట్లుగా, ఆసిఫ్ సాహసాన్ని గుర్తించి గ్యాలంట్రీ అవార్డుకు సిఫార్సు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం అందించనున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు. తెలంగాణ నుంచి ఇంకా దాదాపు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తాం, ఎలాంటి వేధింపులు ఉండవని డీజీపీ తెలిపారు.

### రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ

**హైదరాబాద్, నినాదం:**

నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులు నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. ఈ ఎన్‌కౌంటర్‌ను హైకోర్టు, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుని న్యాయ విచారణ జరపాలని కోరింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా, వారికి శిక్ష పడేలా చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వారిపై హత్యా నేరం మోపాలన్నారు. 'నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానలో కానిస్టేబుల్ తుపాకీ గుంజుకుని, అతనిపై తిరగబడ్డాడనే పేరుతో షేక్ రియాజ్‌ని పోలీసులు చంపేయటం బూటకపు ఎన్‌కౌంటర్ మాత్రమే కాక, ఇది తెలంగాణా పోలీసు శాఖలో పెరుగుతున్న హింసాప్రవృత్తికి నిదర్శనం అన్నారు. ఈ నెల 17న బైకులు, చైన్ స్నాచింగ్ లాంటి దొంగతనాలకు పాల్పడుతున్న రియాజ్‌ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో.. బైక్ నడుపుతున్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి, అక్కడి నుండి పారిపోయాడు. ఊహించని ఈ దాడి కారణంగా కానిస్టేబుల్ అక్కడికక్కడే చనిపోయాడు. ఆ కానిస్టేబుల్ న్యాయంగా డ్యూటీ నిర్వహిస్తుండగా, అతనిపై జరిగిన దాడిలో చనిపోవటం చాలా బాధాకరం. హంతకునికి ఖచ్చితంగా శిక్ష పడాల్సిందే. అయితే ఆ శిక్షను ఎవరు అమలు చేయాలనేదే నాగరిక సమాజంలో కీలకమైన విషయం. నిందితుడు ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్ష నుంచి తప్పించుకోకుండా పోలీసులు తగిన సాక్ష్యాధారాలతో అతని నేరాన్ని నిరూపించి, చట్ట ప్రకారం కోర్టు ద్వారా శిక్ష పడేలా చేయటానికి అవకాశాలున్నాయి. కానీ, అలా కాకుండా పోలీస్ వ్యవస్థ రియాజ్‌ను హత్య చేయాలని ముందే నిర్ణయించుకున్నట్టుగా అనిపిస్తున్నది. ముందస్తు పథకం ప్రకారమే పోలీసుల మీద మరొకరు తిరుగుబాటు చేయకుండా, రియాజ్ ఉదంతం ఒక బెదిరింపుగా ఉండాలని చేసిన కౌంటర్ హత్య అని మా అనుమానం. తెలంగాణ పోలీసుల మానసిక వైఖరి, వారి ఎన్‌కౌంటర్ల చరిత్రలే ఇందుకు ఆధారాలు అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు అంటే తెలియని సామాన్య ప్రజలు ఈ విషయంలో పోలీసులకు వత్తాసు పలుకుతుండవచ్చు. కానీ, ఒక సమాజం నియమబద్ధంగా నడావలా లేక, కంటికి కన్ను, పంటికి పన్ను అనే ఆటవిక సమాజం లాగా నడవాలా అనేది మెజారిటీ మద్దతు ఉందనే పేరుతో నడవాల్సిన వ్యవహారం కాదు. ఒక ఆసుపత్రి నాలుగో అంతస్తులో, చుట్టుపక్కల వేరెవరు రోగులూ, వారి బంధువులూ లేకుండా ఉంచిన గదిలో జరిగిన ఈ హత్య నిజమైన ఎన్‌కౌంటర్ కాదని, బూటకపు ఎన్‌కౌంటర్ అని నిరూపించడానికి మృతుని బంధువులకు గానీ, హక్కుల సంఘాలకు గానీ, స్వచ్ఛంద సంస్థలకు గానీ ఎటువంటి అవకాశం ఉండదు. కాబట్టి రూల్ ఆఫ్ లాను, కోర్టులను, రాజ్యాంగ నియమాలని కాపాడటమా, లేక 'వారిలో ఒక మనిషి చనిపోతే వారు ఊరుకుంటారా?' అని సరిపెట్టటమా అనేది ఈరోజు ప్రభుత్వం, రాష్ట్ర, జాతీయ మానవ హక్కుల కమిషన్లు, హైకోర్టు, సుప్రీంకోర్టుల ముందూ ఉన్న ప్రశ్న అని మానవ హక్కుల వేదిక నేతలు అన్నారు.

# నిరంతర విధి నిర్వహణలో పోలీసుల సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్**





**వికారాబాద్, అక్టోబర్ 21(నినాదం):** పోలీసులు నిరంతర విధి నిర్వహణ లో పోలీసుల సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె నారాయణ రెడ్డితో కలసి పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు రక్షణ కల్పించడం అభినందనీయమని అన్నారు. మిగతా ఉద్యోగుల కంటే భిన్నమైన బాధ్యతను నిర్వహిస్తారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలతో చెలగాటమైన పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పోలీస్ అమరవీరుల బలిదానం దేశానికి గర్వకారణమని కొనియాడారు. పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవి. సమాజంలో భద్రత, శాంతిని కాపాడటంలో పోలీసులు నిరంతరం పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థం ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. వారి ధైర్యసాహసం, దేశభక్తి భావితరాలకు ఆదర్శం. జిల్లా పరిపాలనలో పోలీస్ వ్యవస్థ పాత్ర చాలా కీలకం. జిల్లా ప్రజల తరఫున అమరవీరులకు నివాళులు అర్పించడం ధన్యమని కొనియాడారు. జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ మాట్లాడుతూ, దేశ అంతర్గత భద్రతను కాపాడుతూ, చట్టాన్ని అమలు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వీర పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. పోలీస్ ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు, ప్రజలకు సేవ చేసే మహత్తర అవకాశం. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా 21అక్టోబర్ నుండి 31వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని కోరారు. పోలీస్ పరేడ్ అనంతరం, అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, ప్రతీక్ జైన్, ఐపిఎస్ కె. నారాయణ రెడ్డి, ఐపిఎస్, అదనపు .ఎస్పీ బి.రాములు నాయక్,జిల్లా లోని పోలీస్ అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల గౌరవ వందనం మధ్య జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్,తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి డిసిఆర్బి డిఎస్పి జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు ,ఆర్ డిఎస్పి వీరేష్, ఇన్స్పెక్టర్,ఆర్ఐ లు,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**




**వికారాబాద్, అక్టోబర్ 21(నినాదం) :** సీ సీ ఐ ఆధ్వర్యంలో వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అన్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని యాలాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 15 రోజుల క్రితం భారీ అతి భారీ వర్షాలు కురవడం వల్ల రైతులు పండించిన పంటలు పత్తి,వరి పూర్తిగా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఇదే ఆసరా చేసుకొని కొంతమంది దళారులు గ్రామాలకు దళారులు గ్రామాలకు వచ్చి పత్తి పండించిన రైతుల దగ్గర తక్కువ ధరకు 6000 నుండి 6500 మధ్య పత్తి కింటాలకు కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు సీసీఐని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.మద్దతు ధర 8100 రూపాయలు ఉన్నప్పటికీ మిల్లర్లు,దళారులు రైతుల దగ్గర అతి తక్కువ ధరకు తీసుకొని రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. .ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకుని పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా రైతులందరినీ ఏకం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన ఇస్తామని ప్రభుత్వాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పి శివప్ప,హనుమప్ప,గొల్ల వెంకటప్ప,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ అభివృద్ధికి 303 కోట్లు సిద్ధం

**చేపట్టే అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని కంటోన్మెంట్ అధికారులను కోరిన ఎమ్మెల్యే శ్రీగణేష్..**

**సానుకూలత వ్యక్తం చేసిన అధికారులు**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్21,(నినాదం):** కంటోన్మెంట్ బోర్డు ప్రస్తుత సీఈఓ మధుకర్ నాయక్, నూతన సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది లతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం భేటీ అయ్యారు. ఎస్క్రో ఖాతాలో జమ అయిన 303 కోట్ల నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీల నిర్మాణాలు ప్రజల భాగస్వామ్యం తో జరగాలని ఎమ్మెల్యే సూచనలు చేశారు. ఎమ్మెల్యే సూచనను స్వాగతించిన బోర్డు అధికారులు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో హెచ్ఎండిఏ, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అధికారులను కలిసిన అనంతరం ఎమ్మెల్యే కంటోన్మెంట్ ప్రజలకు పిలుపునిస్తూ నియోజకవర్గ ప్రజలు, మేధావులు తమ ప్రాంతాల్లో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీల నిర్మాణానికి సంబంధించిన సూచనలు, సలహాలను నేడు ఉదయం 11 గంటలకు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయానికి వచ్చి వినతిపత్రాల రూపంలో అందజేయాలని తెలిపారు. కంటోన్మెంట్ చరిత్రలో ఇంత భారీ ఎత్తున నిధులు రావడం ఇదే తొలిసారి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలి. నన్ను గెలిపించిన ప్రజలకు మేలు జరగడం నా ప్రధాన లక్ష్యం, అని ఎమ్మెల్యే అన్నారు. తర్వాత డీఈఓ దినేష్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమై తిరుమలగిరి లో ఉన్న ల్యాండ్స్‌లోని 4.71 ఎకరాల భూమిని క్రిస్టియన్ సెమెట్రీ నం.5కు కేటాయించాలని, ఈ భూమితో పాటు చుట్టుపక్కల ఇంకేమైనా భూమి ఉన్నా క్రిస్టియన్ సెమెట్రికి అప్పగించాలని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, ఎక్స్చేంజ్ ఆఫ్ ల్యాండ్ (భూ బదలాయింపు) విధానంలోనైనా ఈ కేటాయింపులు చేయవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నేటి నుండి బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**మిర్యాలగూడ, అక్టోబర్21(నినాదం) :** నేటి నుండి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పులిమామిడి ఆశ్రమ గురుస్వామి తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తెలిపారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయ్యప్ప శివ ఆంజనేయ భవాని మాత మరియు ఇతర స్వాములు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని అదేవిధంగా తెలిపారు. నక్షత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ నక్షత్రమని అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాధవి వివాహ వార్షికోత్సవ రోజు అని అదేవిధంగా కార్తీక మాస ప్రారంభోత్సవం కాబట్టి ఆ ఆదర్శ దంపతుల చేతుల మీదుగా ఈ మండల కాలం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయ్యప్పదేవాలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు. సంఘసంస్కర్త గుడిపాటి నవీన్ 25 వ వార్డు ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి నాయుడు గురుస్వామి గురువారెడ్డి గురుస్వామి బాలు నాయక్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం) :** సమాజంలో పోలీసుల బాధ్యత క్రియాశీలకమైనదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు .మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నరసింహ కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అమర వీరుల కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. 2015 ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా లో కొత్త బస్టాండ్ ఉగ్రవాద దాడి లో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య, హోంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజా ల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి పట్టా అందజేశామని వారి పిల్లల చదువుల ఖర్చుకు జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నేరస్థుని చేతిలో హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, నరసింహ చారి, రవి ,మంజు భార్గవి, సిఐలు శివశంకర్ ,రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణారెడ్డి ,ప్రతాప్, ఎస్సైలు అశోక్ సురేష్ సాయిరాం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**మహేశ్వరం, అక్టోబర్ 21 (నినాదం):** అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అచ్చంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రాములు గారి మనవడు కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ , మంగళవారం రోజు వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి బాబుని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. బాబుకు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు డాక్టర్ అనురాధ, టీమ్ సివీకే సభ్యులు, ట్రస్ట్ చైర్మన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**మునుగోడు అక్టోబర్ 21 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం. నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో, మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరులకు నివాళులర్పించారు. సమాజం సురక్షితంగా ఉండడానికి పోలీసులు కారణమని, వారి కృషి సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో, ఎస్సై కే .లింగారెడ్డి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

HFS | Hiranandani Financial Services

**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, డలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద.
సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** (ఇక ముందు **"HFS"**గా రెఫర్ చేయబడును) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరడమైనది. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీత (లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పేరు/ చిరునామా | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేదీ & రావలసిన బకాయి మొత్తం | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ/తనఖా పెట్టిన ఆస్తి |
|---|---|---|
| **LAN: 4375036101027148** **కస్టమర్ ఐడి 80849** 1) మొహమ్మద్ జమీల్ అహ్మెద్ (రుణగ్రహీత) 2) సహెర బాను (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 & 2 ల చిరునామా: 4-25-3317, మదీనా కాలనీ, సులేమాన్ నగర్, శివరాంపల్లి, కె వి రంగారెడ్డి, కె వి రంగారెడ్డి, తెలంగాణ-500052. | తేది: 16.10.2025 LAN: 4375036101027148కు సంబంధించి తేదీ: 16.10.2025 నాటికి రూ. 30,39,387/- (రూపాయలు ముప్పై లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే) & ఎన్‌పిఎ తేదీ: 02.10.2025 | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జిర్రా, సర్వర్ నగర్ వద్ద 333.33 చ॥గ॥లు దానికి సమానమైన 278.66 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి మున్సిపల్ నెం. 13-1-1234/75 (పిటిఐ నెం. 1071317086) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **తూర్పు:** పొరుగువారి ఇల్లు, **పడమర:** పొరుగువారి ఇంటి నెం. 13-1-1234/76/ఎ. దానిపై ప్రస్తుత & భవిష్య కట్టడాలతో భూమికి కలుపబడిన దేనికైనా శాశ్వతముగా స్థాపించబడిన లేదా భూమికి కలుపబడిన ఏదేని కట్టడము. |
| **LAN : 4375062101008638** **కస్టమర్ ఐడి 29653** 1) ప్రిన్స్ డ్రెస్ ప్యాలెస్ (రుణగ్రహీత) 2) మహేశ్వరి వడ్డే (సహ-రుణగ్రహీత) 3) వినోద్ కుమార్ రెడ్డబోయిన (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 చిరునామా: షాప్ నెంలు. 17 18 18ఎ, 10-5-2/1/8, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500028. క్ర.సం. 2 చిరునామా: ఇంటి నెం. 10-3-828 295/2ఆర్‌టి, ఎఫ్-505, సత్య రెసిడెన్సీ, విజయ నగర్, హైదరాబాద్, ఎస్ఎండిసి మాసబ్ ట్యాంక్ దగ్గర, తెలంగాణ, ఇండియా-500057 **మరియు క్ర.సం. 3 చిరునామా:** ఇంటి నెం. 10-3-828 295/2ఆర్‌టి, ఎఫ్-505, సత్య రెసిడెన్సీ, విజయ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500057. | తేది: 16.10.2025 LAN: 4375062101008638కు సంబంధించి తేదీ: 16.10.2025 నాటికి రూ. 30,13,562/- (రూపాయలు ముప్పై లక్షల పదమూడు వేల ఐదు వందల అరవై రెండు మాత్రమే) & ఎన్‌పిఎ తేదీ: 02.10.2025 | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మాసబ్ ట్యాంక్ వద్ద సర్వే నెంలు. 27 మరియు 27/1 లలో 30 చ॥గ॥ల అనుపాత భూమి అవిభాజ్యవాటాతో పాటు 1000 చ॥అ॥ల విస్తీర్ణములోని "మహేశ్వరి కాంప్లెక్స్" నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని షాప్ నెంలు. 17, 15 & 18ఎ (3 షాపులు కలిగి ఉన్నవి) గల జి.హెచ్.ఎం.సి. నెం. 10-5-2/1/8/ఎ/17 & 18/18/ఎ (పిటిఐఎన్ నెం. 1121000282) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** షాప్ నెం. 19, **దక్షిణం:** షాప్ నెం. 16, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ స్థలం. దానిపై ప్రస్తుత & భవిష్య కట్టడాలతో భూమికి కలుపబడిన దేనికైనా శాశ్వతముగా స్థాపించబడిన లేదా భూమికి కలుపబడిన ఏదేని కట్టడము. |
| **LAN : 4375093101025790** **కస్టమర్ ఐడి 59926** 1) రుద్ర నాగరాజు (రుణగ్రహీత) 2) రుద్ర స్వాతి (సహ-రుణగ్రహీత) 3) రామలింగం రుద్ర (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1, 2 & 3 ల చిరునామా: ఇంటి నెం. 13-381, శివాజీ నగర్, బంగారిగడ్డ గ్రా॥, చండూరు మం॥, నల్గొండ, నల్గొండ, తెలంగాణ, ఇండియా-508255. | తేది: 16.10.2025 LAN: 4375093101025790కు సంబంధించి తేదీ: 16.10.2025 నాటికి రూ. 25,39,891/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై ఒక్కటి మాత్రమే) & ఎన్‌పిఎ తేదీ: 02.10.2025 | తెలంగాణ, పిన్‌కోడ్: 508255, నల్గొండ జిల్లా, చండూర్ మం॥, చండూర్ మున్సిపాలిటీ ఏరియా, చండూర్ రెవెన్యూ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 13, సర్వే నెం. 202/2లో ప్రణాళిక ప్రకారం మొత్తం వాణిజ్య ఏరియా 225.75 చ॥గ॥లు = 188.75 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ ఇంటి ప్లాట్‌లో నిర్మించబడిన ఇంటి నెం. 13-38/1 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఆర్.టి.సి. రోడ్డు, **దక్షిణం:** జెడ్.పి.పి.హెచ్.ఎస్. చండూర్, **తూర్పు:** 10'0" ఇంటర్నల్ దారి, **పడమర:** జె. అంతయ్య షాప్. దానిపై ప్రస్తుత & భవిష్య కట్టడాలతో భూమికి కలుపబడిన దేనికైనా శాశ్వతముగా స్థాపించబడిన లేదా భూమికి కలుపబడిన ఏదేని కట్టడము. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణగ్రహీత(ల)కు తెలియజేయడమైనది. HFS సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత అమ్మకం ద్వారా బదిలీ కాకుండా నిరోధించడం, దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు HFS హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు** కూడా HFS సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత HFSకు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా HFS కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద HFSకు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టములోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద HFS యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా తనఖా పెట్టిన ఆస్తులలో ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్, నల్గొండ, తెలంగాణ
తేది: 22.10.2025

సం/- అధీకృత అధికారి
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

## ఘనంగా దీపావళి వేడుకలు



**అల్వాల్, అక్టోబర్ 21(నినాదం) :** దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కాషా నగేష్ కురుమ కార్యాలయంలో దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ కార్యాలయంలో సోమవారం దీపావళి సందర్భంగా లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా కాషా నగేష్ మాట్లాడుతూ రాముడు రావణాసురుడిని వధించి, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ సంబరాలు నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరు ఆ అమ్మవారి కృప వల్ల సుఖ సంతోషాలు ఉండాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలోనగేష్, శివకుమార్, నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ నిబంధనలు కఠిన చర్యలు ఉంటాయి

**17 షాపులకు షోకాజ్ నోటీసులు .. జిల్లా ఆహార భద్రత అధికారి వి. జ్యోతిర్మయి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 21( నినాదం) :** ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు జ్యోతిర్మయి వంకాయలపాటి షాపుల వారిని హెచ్చరించారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా జోనల్ అధికారిని ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ఆహార భద్రత శాఖ అధికారులు మాట్లాడుతూ స్వీట్స్ షాపుల, స్పైసెస్ తయారీ కేంద్రాలు రీటైల్ యూనిట్స్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. 12 స్వీట్స్ తయారీ కేంద్రాలలో, 7 స్పైసెస్ తయారీ, రిటైల్ కేంద్రాలలో మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ను ఉపయోగించి స్పాట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. తనిఖీల్లో భాగంగా వంట గదుల్లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో స్వీట్ల తయారీ జరగడం, పసుపు కారం మరీ వేతర మసాలాపొడులను ప్రాసెస్ చేయడం,ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్స్ మరియు గ్లౌజులు ధరించకపోవడం, పురుగులతో నాణ్యత లోపించిన ముడి సరుకులు ఉపయోగించడం, గోడలు, పైకప్పు పై నూనెతో కూడినటువంటిదుమ్ము ధూళి పేరుకు పోవడం వంటివి గుర్తించి వారికి ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను 17 స్వీట్ షాప్ స్పైసెస్ దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. హానికర రసాయనాలతో కూడినటువంటి రంగులతో చేసినటువంటి సుమారు 48 కిలోల స్వీట్లు మరియు తయారీలో కాలం చెల్లిన ఆహార పదార్థాలను,5 కిలోల పురుగులు పట్టిన ధనియా పొడిని,ప్రజల ఆరోగ్య నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. సుమారు 90 కిలోల లేబుల్ లేనటువంటి ఆహార పదార్థాలను మరియు 50 కిలోల పురుగులతో కూడినటువంటి మైదా పిండిని సీజ్ చేసి,27 అనుమానిత శాంపిల్స్ ను పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపడం జరిగింది నివేదిక ఆధారంగా ఆహార కల్తీ అని నిర్ధారణ అయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆహార కల్తీ కి పాల్పడిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.

# ప్రజల భద్రతే ధ్యేయంగా పని చేసేది పోలీస్ శాఖ మాత్రమే

**మీర్ పేట్ సీఐ యన్. శంకర్ నాయక్**




**మహేశ్వరం, అక్టోబర్ 21( నినాదం):** 24 గంటలు ప్రజల భద్రతే ధ్యేయంగా పని చేసేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమేనని, అట్టి విషయాన్ని ప్రజలు గుర్తెరిగి పోలీసులకు, మన దేశ సైనికుల వలె గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సీఐ యన్. శంకర్ నాయక్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకుని ఆయన నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల ఆస్తి, ప్రాణ, మాన రక్షణ కోసం పని చేసే ఒకే ఒక్క వ్యవస్థ పోలీస్ శాఖ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. తమ ఆరోగ్యం లెక్క చేయకుండా కుటుంబం, భార్య పిల్లలను వదిలి సమాజ రక్షణ కోసం రాత్రనక, పగలనకా అనేక సేవలందిస్తూ తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు ఇదేనా జోహార్లు అని తెలిపారు. సమాజం నిద్రలో ఉండగా ప్రజల కోసం మేల్కొని ఉండే ఏకైక ఉద్యోగి పోలీస్ అని తెలిపారు. విధి నిర్వహణలో శత్రువులతో పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను ప్రజలు, దేశ సంరక్షణ కోసం త్యాగం చేయటంలో ఒక తెలియని అనుభూతి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల సంస్కరణ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటూ వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.

## దివంగత విశ్రాంత ఎస్సై కుటుంబానికి ఆర్థికసహాయం



ఖమ్మం, అక్టోబర్ 21(నినాదం): దివంగత విశ్రాంత ఎస్సై కుటుంబాలకి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆర్థిక సాయం చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం గౌరవ సభ్యులు విశ్రాంత ఎస్సై కురిచేటి సత్యనారాయణ మధిర లో అనారోగ్యంతో మరణించినారు. ఈ సందర్భంగా వారి భౌతికకాయాన్ని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ, కార్యవర్గ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించినారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సతీమణి కుమారికి విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నిధి నుంచి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సత్యనారాయణ కుటుంబానికి ధైర్యం చెప్పి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు విశ్రాంత ఎస్సైలు సోమయ్య, జయకర్ బాబు, రామచందర్ రాజు, చంద్రశేఖర రావు, వెంకటేశ్వర్ రెడ్డి, శంతన్, సత్యనారాయణ, శివాజీ, డి. వెంకటనారాయణ మరియు విశ్రాంత పరిపాలనాధికారి నూతక్కి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



పాలేరు అక్టోబర్.21( నినాదం): కూసుమంచి మండలం జక్కేపల్లి ఏస్సీ కాలనీ రాయబారపు రమేష్ తల్లి కొండమ్మ అనారోగ్య కారణాలను చనిపోయిన విషయం తెలుసుకుని హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షు కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచ్ బానోత్ కిషన్,పడిశాల గోపి,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్యా బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు వడ్యా సైదులు దాసరి వెంకన్న,నాయకులు చట్టు కనకానయ్య,తంగేళ్ల లక్ష్మయ్య,కోడిరక్క శివ,అలేటి ప్రసాద్ దార సత్యనారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం




ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 21(నినాదం): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ఘన సత్కారం లభించింది.భారతీయ స్టేట్ బ్యాంక్ అదర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి రాజు ఎంపిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీకి మిఠాయిలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ సంఘం సర్వసభ్య సమావేశం వచ్చే నెల 2వ తేదీన హైదరాబాద్ కాచిగూడలోని మ్యాదం అంజయ్య హాలులో (మున్నూరుకాపు మహాసభ భవన్) లో జరగనున్నట్లు తెలిపారు. ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎంపీ రవిచంద్రను ఆహ్వానించారు. ఎంపీ రవిచంద్ర ఆహ్వానాన్ని స్వీకరిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు కీలకస్తంభం

**పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిది**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 21:(నినాదం): శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తించిన పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని,ప్రభుత్వంలోని ప్రతి శాఖ కార్యకలాపాల్లో పోలీస్ విభాగం సహకారం సంపూర్ణంగా ఉంటుందని అన్నారు.భూసేకరణ, ధాన్యం కొనుగోలు, ఎన్నికల నిర్వహణ, పండుగలు ప్రశాంతంగా జరగడం వంటి ప్రతి అంశంలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.దీపావళి, హోళీ, వినాయక నిమజ్జనం వంటి పండుగలు ప్రశాంతంగా జరగడానికి పోలీసుల కృషి అపారమని తెలిపారు. ప్రతి పౌరుడు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని, విపత్కర సమయాల్లో ముందుగా స్పందించేది పోలీసులు మాత్రమేనని వారు 24 గంటలు ప్రజల సేవలో ఉంటున్నారని కలెక్టర్ అన్నారు.పోలీస్ అమరవీరుల కుటుంబాలకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లద్దాక్ ప్రాంతంలో చైనా సైనికులతో పోరాటంలో 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది వీరమరణం పొందారు. అప్పటి నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవం జరుపుకుంటున్నాం. గత ఏడాదిలో దేశవ్యాప్తంగా 191మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారని తెలిపారు. డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ యూనిఫామ్ అంటే బాధ్యత, త్యాగం, అంకితభావం.ప్రతి రోజు క్రిమినల్స్‌తో పోరాటం చేస్తూ, సమాజంలో శాంతి భద్రతలు కాపాడే బాధ్యతను నిర్వర్తిస్తున్నారు వారి కుటుంబాల సహకారం కూడా అంతే గొప్పదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, సీపీ, డీఎఫ్ఓ, ఇతర అధికారులు పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ బలగాలు గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించగా, రెండు నిమిషాల మౌనం పాటించారు.కార్యక్రమంలో అదనపు డిసిపీలు ప్రసాదరావు, రామానుజం,పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# యాసంగి సన్నాల వడ్ల బోనస్ ఎప్పుడిస్తారో..

**4 నెలలుగా రైతుల ఎదురుచూపులు**

**మొత్తం 23.36 లక్షల టన్నుల సన్నాల కొనుగోళ్లు**

**రూ.1,168 కోట్ల బకాయిలు**





పాలేరు అక్టోబరు 21(నినాదం): ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండల పరిధిలో రైతు అన్నల పరిస్థితి దానినయంగా ఉన్నది. వానాకాలం దాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో.గత యాసంగి సీజనకు సంబందించిన బోనస్ బకాయిల సంగ తేంటి? అనేది రైతుల్లో చర్చనీయాంశంగా మారింది.4 నెలలుగా సన్నాల బోనస్ కోసం రైతులు ఎదురు చూస్తుండగా.ఆర్థిక శాఖ నుంచి ఇంకా నిధులు విడుదల కావడంలేదు. మరోవైపు.మళ్లీ ఖరీప్ కొనుగోళ్ల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రెండు సీజన్ల బోనస్ డబ్బులు ఒకే సారి చెల్లిస్తారా? ముందు పాత బకాయిలు చెల్లిస్తారా లేకపోతే యాసంగి బకాయిలు అలాగే ఉంచి, ప్రస్తుత వానాకాలం బోనస్ చెల్లిస్తారా?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.గత (2024-25) యాసంగి సీజన్కు మార్చి,ఏప్రిల్,మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం 14,40 లక్షల టన్నుల దాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసింది. సేకరించిన ధాన్యంలో దొడ్డు రకాలు 51.04 లక్షల టన్నులు కాగా,సన్న రకాలు 23.36 లక్షల టన్నులు ఉన్నాయి.దొడ్డు,సన్న రకాలకు కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ) ప్రకారం అప్పుడే చెల్లింపులు పూర్తి చేశారు.అయితే,సన్నాలకు క్వింటాలకు రూ.500 చొప్పున బోనస్ మాత్రం చెల్లించ లేదు.ఇందుకు సంబంధించి మొత్తం రూ.1,168 కోట్ల చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రంలో ధాన్యం సేకరణకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ. నాలుగైదు రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తుంది.అయితే,బోనస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఓపీఎమ్మెస్ (ఆన్లైన్ ప్రొక్యూర్మెంట్ మేనే జెమెంట్ సిస్టమ్) చెల్లించడానికి అవకాశం లేదు.ఈ క్రమంలోనే ఎమ్మెస్పీ చెల్లింపులు, బోనస్ చెల్లిం పలు వేర్వేరుగా, జరుగుతున్నాయి.బోనస్ చెల్లింపుల ప్రతిపాదనలను గతంలోనే పౌరసరఫరాల సంస్థ ప్రభుత్వానికి పంపించగా,ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉంది.ఈలోగా ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభం కావడంతో పాత బకాయిల సంగతేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# అయోడిన్ సూక్ష్మ పోషకం ఆహారంలో చాలా అవసరం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి భాయ్**



ఖమ్మం, అక్టోబర్ 21(నినాదం): అయోడిన్ సూక్ష్మ పోషకలు నేటి ఆహారంలో చాలా అవసరం అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బై అన్నారు. మంగళవారంమంగళవారం,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో 'ప్రపంచ అయోడిన్ లోప నివారణ దినోత్సవం' సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి మాట్లాడుతూ అయోడిన్ సూక్ష్మ పోషక అవసరత గురించి కీలక విషయాలను వివరించారు. అయోడిన్ కలిపిన ఉప్పు ఆరోగ్యానికి మంచిది. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ (మెడ ఉబ్బరం), మానసిక మందగమనము (బుద్ధి తగ్గిపోవడం), బలహీనత, అలసట, గర్భిణీ స్త్రీలలో మృతశిశువు పుట్టడం, పుట్టిన పిల్లల్లో వికలాంగత ఏర్పడుతుంది. మెదడు అభివృద్ధికి, మానసిక, శారీరక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తిని పెంచుటకు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన పిల్లల్ని కనడానికి అయోడిన్ అవసరం వుంటుంది. కావున ఎప్పుడూ అయోడిన్ కలిగిన ప్యాకెట్ ఉప్పు (15 %జూజూఎ%) మాత్రమే వాడాలి. ఉప్పు ప్యాకెట్‌పై 'అయోడైజ్డ్ సాల్ట్ ' అని ఉంటేనే వాడాలి. అయోడిన్ గాలి, తడి,సూర్యరశ్మి తగిలినా ఇగిరిపోతుంది కాబట్టి ఉప్పును సరిగ్గా కప్పి పెట్టాలి. వంటలో ఉప్పును చివరగా వేయడం వల్ల తినే ఆహారం లోకి శరీరంలో అయోడిన్ లోపాన్ని నివారిస్తుంది. జిల్లాలో ఆశా కార్యకర్తల వద్ద సాల్ట్ టెస్టింగ్ కిట్స్ ను అందుబాటులో వుంచామని, కిరాణా షాప్ లు, హౌస్ హెూల్డ్ వినియోగదారులు వాడుతున్న ఉప్పులో అయోడిన్ శాతాన్ని పరీక్షించి తగు జాగ్రత్తలు చెప్పాలని, అయోడిన్ ఉప్పు పట్ల ప్రజలకు ఆరోగ్య విద్యను అందిస్తున్నామని, ఈ వారం రోజుల పాటు అయోడిన్ లోప రుగ్మతల నివారణ పట్ల అవగాహన కల్పిస్తామని, అయోడిన్ లోప రుగ్మతల నివారణ మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ. (లెప్రసి అండ్ ఎయిడ్స్) డా.వెంకటరమణ, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా.రామారావు, ప్రోగ్రాం ఆఫీసర్ డా.భాస్కర్ నాయక్ తదితరులు మాట్లాడారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



పాలేరు అక్టోబర్.21( నినాదం): నేలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సంతోష్ పోలీస్ అమరవీరుల సంస్మరణ,దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబరు.21 పోలీసుల,అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్ణయించుకుంటాము. భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ,ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి.సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ సీఆర్పీఎస్ బలగాలు నిర్వర్తించేవి.1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా,చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది.ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు.హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం.కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపుదిద్దుకుంది.ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ.అన్ని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ తెలిపారు.

## రేపు ఖమ్మంలో జాబ్ మేళా

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 21:(నినాదం): జిల్లా యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అక్టోబర్ 23న ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ, టేకులపల్లి) నందు జాబ్ మేళా నిర్వహించను న్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు హైదరాబాద్ జెవిజి మేనేజ్మెంట్ కంపెనీ, ఏరో స్పేస్ కాంపోనెంట్స్ మరియు ఎలివేటర్స్ మాన్యుఫా క్చరింగ్ యూనిట్లలో 200 మంది ఉద్యోగులకు అవకాశం కల్పిస్తోంది.టెక్నీషియన్స్ (ఫ్రెషర్) పోస్టులకు 19-22 ఏళ్ల ఐటిఐ, ఎలక్ట్రికల్ ఫిట్టర్స్, టర్నర్స్, మెషినిస్టులు, వెల్డర్లుగా ఎంపికైన వారికీ వేతనం 11,500-13,000 వరకు ఉంటుంది.ట్రైనీ టెక్నీషియన్స్ (ఫ్రెషర్) పోస్టుల కోసం 10వ తరగతి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీతో 19-23 ఏళ్ల యువతీ, యువకులు ఎంపికైన వారికి వేతనం 12,500-14,000 వరకు ఉంటుందని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాల కోసం 9010584000 నంబర్లో సంప్రదించవలని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.

# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీ.జీ.పీ

**పోలీసు అమరవీరుల కుటుంబాలకు**

**ఇళ్ల పట్టాలు అందజేత**

**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐజీ, సీపి**



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21 (నినాదం) : ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశారు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీసు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

**ఆసిఫ్‌కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

**పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం**

**కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్**

**విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన**

**అమరవీరుల త్యాగాలు మరువలేనివి..**

**ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో**

**ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్21(నినాదం): శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యమని, పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ అన్నారు. హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ గారిని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత,ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు,దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం అన్నారు. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు.అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ గార్లతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఈనెల 25తో ముగియనున్న సర్వే**



ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 21(నినాదం): తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో తెలంగాణలోని వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేను చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వ తేదీతో ముగుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in/telanganarising అనే వెబ్సైట్‌ను సందర్శించి ప్రతీఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు



మధిర, అక్టోబర్ 21 (నినాదం): మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మామునూరు, భీమవరం లో సిపిఎం నాయకులు పర్యటించి రైతుల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు అకాల వర్షాలకు పత్తి రైతులు బతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని పత్తి రైతుల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకొని ఎటువంటి ఆంక్షలు లేకుండా క్వింటాకి మద్దతు ధరతో సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి అని సిపిఎం మధిర డివిజన్ సెక్రెటరీ మడుపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులను ఆదుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు, పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

**విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం**

**సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక**

**పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి**

**ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో**

**ఆధునికంగా పోలీస్ శాఖ**

**డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి**

**పోలీస్ అమరుల దినోత్సవం**

**సందర్భంగా చంద్రబాబు నివాళి**



**అమరావతి, అక్టోబర్21(నినాదం):** ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు హత్యకేసు విచారణ

**నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు**

**శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు సమీక్ష**

**నాయుడు కుటుంబానికి రెండెకరాల భూమి, 5లక్షల నగదు పరిహారం**



**అమరావతి, అక్టోబర్21(నినాదం):** నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం ఘటనలో చనిపోయిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5 లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్షల నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. లక్ష్మీనాయుడి పిల్లల్ని చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. కారు దాడిలో గాయపడిన పవన్‌కు 4 ఎకరాలు, రూ.5లక్షల నగదు, భార్గవ్‌కు రూ.3లక్షల పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించారు. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, 5 లక్షల నగదు పరిహారం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా పరిహారం ఇవ్వనున్నారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ సహా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కందుకూరులో జరిగిన లక్ష్మి నాయుడు హత్యను సీఎం చంద్రబాబు ఖండించారు. ఈ ఘటన అమానుషం, అమానవీయం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లక్ష్మి నాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని ఆదేశించారు. ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు చేయాలని మంత్రులకే చెప్పారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని సీఎం చెప్పారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని సీఎం తెలిపారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు. లక్ష్మి నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# పూర్తి ఆరోగ్యంగా చిన్నారి గీతా సహస్ర

**గ్రామంలో సాధారణంగానే ప్రజల ఆరోగ్య పరిస్థితి**

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**అవగాహన లేమితోనే**

**సోషల్ మీడియాలో ప్రచారం**

**అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా సేవలందిస్తున్నారు**

**ఎవరైనా సరిగా స్పందించకుంటే**

**కలెక్టరేట్‌కు సమాచారమివ్వొచ్చు**

**పెనుగంచిప్రోలులో కలెక్టర్ లక్ష్మీశ**



**విజయవాడ, అక్టోబర్21(నినాదం):** వైరల్ ఇన్ఫెక్షన్ సోకడంతో చికిత్స తీసుకొన్న చిన్నారి పూర్తిగా కోలుకుందని, గ్రామంలో ఎక్కడా మరో కేసు నమోదు కాలేదని, ప్రజల ఆరోగ్య పరిస్థితి సాధారణంగానే ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలులో మూడు గంటలపాటు పర్యటించారు. తొలుత వైరల్ ఇన్ఫెక్షన్ సోకి.. చికిత్సతీసుకొని పూర్తిగా కోలుకున్న చిన్నారి గీతా సహస్ర ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో మాట్లాడారు. స్థానికంగా మంచి నీటి సరఫరా వ్యవస్థను, ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే ప్రత్యేక బృందాలు రెండు రౌండ్ల ఇంటింటి సర్వేను పూర్తిచేశాయని.. వైద్యాధికారులు మరో 24 గంటలపాటు ఇక్కడ మరో ప్రత్యేక సర్వే నిర్వహిస్తారని తెలిపారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఏదైనా సమస్య వస్తే వెంటనే ఏఎన్ఎం, ఆశా సహకారంతో స్థానిక వైద్యాధికారులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కొందరు చిన్న సమస్యలను సైతం తెలిసీతెలియక అవగాహన లేమితో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. దీనివల్ల ప్రజలు కలవరపాటుకు గురవుతున్నారన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సేవలందిస్తున్నారని.. ఎవరైనా సరిగా స్పందించకుంటే తమకు సమాచారమివ్వొచ్చని, అధికారుల బృందాన్ని నేరుగా ఇళ్లకే పంపించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటు ఖాళీ స్థలాల్లో ఇష్టానుసారం చెత్త వేయకుండా, కంపచెట్లు పెరగకుండా చూసేందుకు ఆయా స్థలాల యజమానులకు గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు ఇస్తున్నామన్నారు. తాగునీటిని ఎప్పటి కప్పుడు పరీక్షించి ప్రజలకు అందించేలా నిర్దిష్ట మార్గదర్శకాలతో అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ తనిఖీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పలకరించి.. ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగిపైనా ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉంచి ఆరోగ్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆసుపత్రి వైద్యాధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు ఉన్నారు.

# గూగుల్ రాకతో విశాఖకు మహర్దశ

**జగన్‌కు గూగుల్ రావడం ఇష్టం లేదు**

**బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**



**విశాఖపట్నం, అక్టోబర్21(నినాదం):** గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రపంచం మొత్తం మాట్లాడుకు నే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారనుందని బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ్ పలు కామెంట్స్ చేశారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మారబోతుందని చెప్పారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామమని చెప్పిన మాధవ్.. ప్రతిపక్షాలు ప్రగతిని ఓర్వలేక మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాధవ్ విమర్శించారు. ప్రియాంక్ ఖర్గే.. స్కావింజింగ్, పెరసైట్ పదాలు ఉపయోగించడం దారుణమని మాధవ్ అన్నారు. వైసీపీ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతించడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి విశాఖకు గూగుల్ పెట్టుబడులు రావడం ఇష్టంలేదనిపిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. 'గూగుల్‌ను స్వాగతిస్తూ జగన్ కనీసం ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైసీపీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి. ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగువారు ఉన్నారు. విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడులు పెద్ద మొత్తంలో వస్తున్నాయి. సెమి కండక్టర్స్‌కు ఏపి కేపిటల్ గా మారబోతుంది. గూగుల్.. అమెరికా వెలుపల పెద్ద మొత్తంలో విశాఖలోనే పెట్టుబడులు పెడుతోంది. విశాఖలో 1.3 లక్షల కోట్లతో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో నూతన శకం ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే సీపీ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నాము.' అని మాధవ్ చెప్పారు.

# భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

**తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం**

**ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్**

**అమరావతి, అక్టోబర్21(నినాదం):** భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

# లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం

**ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య : హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**అమరావతి, అక్టోబర్21(నినాదం):** కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మి నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మి నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మి నాయుడు హత్య బాధాకరం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మి నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముందని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డిఎస్పీపై నివేదిక కోరవచ్చు, అందులో తప్పేంటి. భీమవరం డిఎస్పీ వ్యవహార శైలికి సంబంధించి నివేదిక హోంశాఖ దగ్గర ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్.. డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పు లేదు. తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముంది. కూటమి ప్రభుత్వంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నాం. మాకు మాకు ఎలాంటి ఇగోలు లేవు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక మా వద్ద ఉంది. తగిన చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.


**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ వెంకటేశ్వర రావ్ దొడ్డిపట్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి వరలక్ష్మి దొడ్డిపట్ల ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 1-248-10, పెదన, మచిలీపట్నం, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521366. **రుణ నెం. AP-VWD-VJDA-A000000402.** | 16.01.2025, రూ. 39,40,837/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల నలభై వేల ఎనిమిది వందల ముప్పై ఏడు మాత్రమే) | 21-10-2025 రూ. 44,33,575/- | 18-10-2025 |
| | **ఆస్తి వివరణ:** కృష్ణా జిల్లా,పెదన సబ్ జిల్లా, పెదన గ్రా॥, పెదన మున్సిపల్ ఏరియా వద్ద ఉన్న ఆర్.ఎస్. నెం. 564/1లో 133 1/2 చ॥గ॥ల లేదా 112.14 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము (జి+1) డోర్ నెం. 1/248-1-10, అసెస్‌మెంట్ నెం. 1072005533, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి మార్గం -32.04 అడుగులు, దక్షిణం: కొల్లు వీర నాగేశ్వర రావ్ యొక్క ప్రహరీ గోడ - 36.00 అడుగులు, పడమర: దొడ్డిపట్ల వెంకటేశ్వర రావ్ కు చెందిన 18 అడుగుల వెడల్పు గల ఇంటి ఆస్తి మరియు తమ్మన నాగేశ్వర రావ్ యొక్క 16.5 అడుగుల వెడల్పు గోడ- 34.05 అడుగులు, ఉత్తరం: విన్నంశెట్టిసత్య రాఘవ రావ్ యొక్క ఆస్తి-36.00 అడుగులు. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: విజయవాడ, తేది: 22.10.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**


ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కరిముల్లా షేక్ (రుణగ్రహీత), 2. శ్రీమతి షహీరున్ షేక్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 1-55, రాజపేట, అర్బన్, చిలకలూరిపేట, హెచ్/ఓ. పురుషోత్తపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522626. **రుణ ఖాతా నెంబు. AP/VWD/VJDA/A000000851.** | 23-06-2025 & రూ. 19,88,465/- | 18-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట పరిధిలో మునిసిపాలిటీ ఏరియా, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం. 162/2లో 121 చ॥గ॥ల స్థలం మరియు 660 చ॥అ॥ల ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: డోర్ నెం: 2-271. తూర్పు: వడిత నాయక్ ఆస్తి - 333 అడుగులు, దక్షిణం: మున్సిపల్ బజార్ - 33 అడుగులు, పడమర: మున్సిపల్ బజార్ - 33 అడుగులు, ఉత్తరం: వడితె శ్రీనివాస్ నాయక్ ఆస్తి - 33 అడుగులు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులో లో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము". | | |
| 2 | 1. శ్రీమతి మేరి కుమారి ఎల్ల (రుణగ్రహీత), 2. శ్రీ వెంకటేశ్వర రావ్ ఎల్ల (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం. 19-11-21, బడుగువారి వీధి, చిన్న పేట, భీమవరం, వార్డు-23, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534201. **రుణ ఖాతా నెంబు. AP/VWD/ELRU/A000000077.** | 12-06-2025 & రూ. 39,29,765/- | 16-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పశ్చిమ గోదావరిజిల్లా, భీమవరం ఎస్ఆర్ఓ, భీమవరం టౌన్, భీమవరం మున్సిపల్ ఏరియా, డోర్ నెం. 19-7-3, ఆర్ఎస్ నెం. 498/15 వద్ద అసెస్‌మెంట్ నెం. 1074015008, డోర్ నెం. 19-7-13 ఆవరణలో 354.2 చ॥గ॥లు లేదా 206-1 చ॥మీ॥ల విస్తీర్ణములోని భూమి మరియు ఆర్.సి.సి. భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో హాస యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాగరపు సుబ్బారావ్‌కు చెందిన ఎసిసి రూఫ్ ఇల్లు మరియు రోడ్డు, దక్షిణం: వడ్డి పల్లమ్మ కు చెందిన ఎసిసి రూఫ్ షెడ్ ఇల్లు, పడమర: ఇతరుల భూవనము, ఉత్తరం: ఆంధ్రోస్ భవనము. దీనిలో మొత్తం 342-2 చ॥గ॥లు లేదా 206.1 చ॥మీ॥ల స్థలంలోని ఆర్‌సిసి భవనము. | | |
| 3 | 1. శ్రీ సాగర్ బాబు నందిగామ (రుణగ్రహీత), 2. శ్రీమతి నిర్మల నందిగామ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 4-289, ఆర్‌సిఎం చర్చి రోడ్డు దగ్గర, సత్తెనపల్లె, భీమవరం (గ్రామం), భీమవరం, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522403. **రుణ ఖాతా నెంబు. AP/GNT/GNTR/A000000339.** | 17-06-2025 & రూ. 6,01,291/- | 15-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా, నరసరావుపేట (ఆర్.డి), సత్తెనపల్లి ఎస్ఆర్ఓ- సత్తెనపల్లి మండలం, భీమవరం గ్రామ పంచాయతీ పరిధి, భీమవరం గ్రామ కంఠం, డి.నెం. 144-1, ఎ. 8.40 సెంట్లలో 125.33 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము డోర్ నెం. 4-289, అసెస్‌మెంట్ నెం. 644, అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో ఆర్‌సిసి బిల్డింగ్ ఉన్న స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఆర్.సి.సి. 500 తూర్పు: పంచాయతీ బజార్, 24 అడుగులు, దక్షిణం: పంచాయతీ బజార్, 47 అడుగులు, పడమర: ఇనబర్ల ఈషా ఇల్లు, 24 అడుగులు, ఉత్తరం: నందిగామ మరియదాసు ఇల్లు, 47 అడుగులు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 22.10.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం

**అమరవీరుల సంస్మరణలో సిపి శంఖబ్రత బాగ్చీ**




**విశాఖపట్నం, అక్టోబర్21(నినాదం):** పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించలేమని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చిచెప్పుకొచ్చారు.విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరులకు జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మరణింఇన వారికి నివాళిగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటూ వస్తున్నామని గుర్తుచేశారు. సమాజం సురక్షితంగా ఉంది అంటే పోలీసుల కృషి కారణమన్నారు. విపత్తు నిర్వహణ, ఎన్నికల విధి నిర్వహణతో పలు సందర్భాలలో పోలీసులు విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో పోలీసుల పని తీరును తప్పక కొనియాడాలన్నారు. విశాఖనగరంలోని బీచ్‌రోడ్డులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. 2025వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. పోలీసుల మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం విశాఖ పోలీసులకు ప్రతి ఏటా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సీపీ శంఖబ్రత బాగ్చిపేర్కొన్నారు.

# నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

**మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ**

**విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం**



**అమరావతి, అక్టోబర్21(నినాదం):** నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.

# మహిళా సాధికారతకు సీఎం కృషి

**పోలీస్ అమరవీరుల సంస్మరణలో హోంమంత్రి అనిత**

**అమరావతి, అక్టోబర్21(నినాదం):** మహిళా సాధికారత, రక్షణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందులో భాగంగా శక్తి యాప్‌ను తీసుకు వచ్చామన్నారు. మంగళవారం పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరులకు హోం మంత్రి అనిత ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. ఆపరేషన్ సేఫ్ పేరిట విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. సైబర్ స్టేషన్ల ఏర్పాటు.. సీసీ కెమెరాలు, డ్రోన్లు సైతం ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలపై హోమ్ మంత్రి అనిత ప్రశంసలు కురిపించారు. అంతకు ముందు పోలీస్ అమరవీరులకు సీఎం చంద్రబాబు నాయుడు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

నినాదం
బుధవారం
22.10.2025

# పోలీసు వ్యవస్థలో ఆత్మ స్థైర్యాన్ని నింపాలి



బ్రిటిష్ ప్రభుత్వం, 17 ఆగస్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారత దేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసునే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేది పోలీసు వ్యవస్థ. ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలు జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసే నన్నది నగ్న సత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుల్లు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించక పోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించు కోవచ్చు. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులున్నా, సవాళ్ళను ఎదుర్కొని, చిత్త శుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకిత భావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలు, అవార్డులు, పురస్కారాలు, బహుమానాలు, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలురైన రక్షక భటులు వివిధ రకాల టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేక మవుతున్నారు. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం" అనే భరోసా కల్పిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# నత్తి జబ్బు కాదు... ఇబ్బంది మాత్రమే

నత్తి అనగా అసంకల్పిత పునరుక్తుల ద్వారా ప్రసంగ ప్రవాహమునకు విఘాతం కలిగించే ప్రసంగ లోపం. దీనిలో శబ్దాలు, పదాంశాలు, పదాలు లేదా పదబంధాల యొక్క పొడిగింపు అలాగే అసంకల్పిత నిశ్శబ్ద అంతరాయాలు లేదా నిరోధాలు ఉంటాయి, అందువలన నత్తి ఉన్న వ్యక్తి ధ్వనులను స్పష్టంగా పలకడం సాధ్యం కాదు. ఎవరైనా మాట్లాడే టప్పుడు మాటలు తడబడటం లేదా ముద్ద ముద్దగా మాట్లాడటం, కొన్ని అక్షరాలు సరిగా పలక లేకపోవడం జరుగు తుంటుంది. ఈ విధంగా తరచూగా జరుగు తున్నట్లయితే వారికి నత్తి ఉందని అర్థం. ప్రపంచ నత్తి నివారణ అవగాహనా దినోత్సవమును ప్రతి సంవత్సరం అక్టోబరు 22న జరుపుకుంటారు. 1998, అక్టోబరు 22న 'ఇంటర్నేషనల్ ఫ్లూయెన్సీ అసోసియేషన్', 'ఇంటర్నేషనల్ స్టట్టరింగ్ అసోసియేషన్', యూరోపియన్ లీగ్ ఆఫ్ స్టట్టరింగ్ అసోసియేషన్' సంస్థలు సమావేశమై నత్తిపై ప్రజలకు అవగాహన కల్పించటం ద్వారా దానిని నివారించవచ్చని ఒక నిర్ణయానికి వచ్చాయి. అంతే కాకుండా ప్రతి సంవత్సరం అక్టోబరు 22న అంతర్జాతీయ నత్తి నివారణ అవగాహనా దినోత్సవం నిర్వహించాలని పిలుపునిచ్చాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పలు దేశాలు, సంస్థలు "నత్తి" నివారణ పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మనం మాట్లాడేటప్పుడు అక్షరాలు ఒక దాని తరువాత మరోటి నిర్దిష్ట సమయంలో ఉచ్చరించడం వలన పదాలుగా ఆ ధ్వనులు స్పష్టంగా వినిపిస్తాయి. ఊపిరితిత్తుల నుండి బయటకు వచ్చేగాలి, స్వరపేటిక లోని స్వరతంత్రుల ప్రకంపనలతో స్వరంగా మారి బయటకు వచ్చే టప్పుడు నాలుక పలు విధాలుగా కదిలించడం వలన అనేక శబ్దాలు ఉచ్చరించ గలుగుతాము. ఈ ప్రక్రియ మొత్తం మెదడు పర్యవేక్షణలో అతివేగంగా జరుగుతూ కొన్ని సెకండ్ల వ్యవధిలోనే పూర్తవు తుంటుంది. అయితే ఈ ప్రక్రియలో ఒక్కోసారి కొన్ని అసమానతలు తలెత్తి స్వరతంత్రులు సరైన సమయానికి తెరుచుకోక పోవడం, నాలుక నిర్దిష్ట సమయంలో కదలక పోవడం లేదా నాలుక ఒకే చోట ఎక్కువ సేపు ఉండిపోవడం వలన శబ్దాలు, పదాలు, వాక్యాలు ఆగి ఆగి రావడం లేదా అవే ధ్వనులు మళ్ళీ మళ్ళీ రావడం జరుగుతుంది. పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న వారికి మాటలు నత్తిగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొంత మందిలో భయం, టెన్షన్, ఇతరులను అనుకరించడం వల్ల, వంశపారంపర్యంగా నత్తి వస్తుంది. కొందరిలో ఒక అక్షరం బదులు ఇంకొక అక్షరం పలుకుతుంటుంది. వీటిని స్పీచ్ థెరపీతో నయం చేయ వచ్చు. నేటి రోజుల్లో చిన్న పిల్లలు నత్తినత్తిగా మాట్లాడటం ఒక సాధారణ సమస్యగా మారింది. ముఖ్యంగా ఈ సమస్య 2నుండి 5ఏళ్ళ మధ్య ఉంటుంది. చిన్న పిల్లలు నత్తినత్తిగా మాట్లాడుతున్నట్లు ఇంగ్లీషులో స్టామరింగ్ లేదా స్టట్టరింగ్ అంటారు. ఒక పదాన్ని ఉచ్ఛరించే సమయంలో తొలి అక్షరాన్ని పదే పదే పలుకుతూ ఉండటం, లేదా ఆ పదాన్ని గబుక్కున ఉచ్చరించలేక అదే మాటను మళ్లీ మళ్లీ అంటుం డటం, ఒక్కోసారి మాట ఆగిపోయి ఒక పట్టాన గొంతు పెగిలి బయటకు రాకుండా ఉండటం... ఇవన్నీ స్టామరింగ్ లేదా స్టట్టరింగ్లో భాగమే. స్టామరింగ్ అన్నది చాలా సాధారణ సమస్య. నత్తికి చాలా కారణాలు ఉన్నాయి. జన్యుపరమైన, న్యూరో ఫిజియాలజికల్ మార్పుల వల్ల ఒక్కోసారి నత్తి రావచ్చు. నత్తి ఉన్న పిల్లల్లో కొందరికి వినికిడి సమస్య కూడా ఉండవచ్చు. కాబట్టి ఏ సమస్యలు ఉన్నాయా లేదా అని పరీక్షించడం చాలా ముఖ్యం. పిల్లల మానసిక స్థితిని సరిగ్గా అర్థం చేసుకోకుండా వారిని ఇతరులతో పోల్చిచూడటం, మాట్లాడేటప్పుడు ఒత్తిడి పెంచడం వంటి కారణాలతో స్టామరింగ్ ఇంకా ఎక్కువ కావచ్చు. మాటలు నేర్చుకునే వయసు పిల్లల్లో స్టామరింగ్ అన్నది చాలా సాధారణంగా కనిపించే సమస్య. అయితే వాళ్లలో వయసు పెరుగుతున్న కొద్దీ సమస్య తగ్గుతూ ఉంటుంది. పిల్లల్లో ఒకవేళ స్టామరింగ్ ఉంటే... ఐదేళ్లు వచ్చేనాటికి 65 శాతం మంది పిల్లల్లో, యుక్తవయసు వచ్చేనాటికి ముందుగా 75 శాతం మందిలో ఈ సమస్య తగ్గిపోతుంది. నత్తి బాలికలలో బాలురలో నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. 15 మిలియన్ల మందికి నత్తి ఉంటే అందులో అధికంగా పిల్లలే ఉన్నారని అంచనా. రెండు నుంచి ఏడు సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరిలో అకస్మికంగా నత్తి మాటలు వస్తాయి. కొంతకాలం కొనసాగుతాయి. నత్తిగా మాట్లాడే వారిని ఎగతాళి చేయకూడదు. ఇతరులు ఎగతాళి చేసిన కొద్దీ వారి సమస్య మరింత పెరుగుతుంది. నత్తి అనేది రోగం కాదు, వీరిలో శారీరకంగా ఎటువంటి సమస్యలూ ఉండవు. అందువలన మందులు శస్త్ర చికిత్సల వలన ఇది నయం కాదు, కాని వారిలో మానసిక ఒత్తిడిని, భయాన్ని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానం ద్వారా నత్తిని నయం చేయవచ్చు. ఈ ప్రత్యేక చికిత్సా విధానంలో మాట్లాడే క్రమంలో స్వరతంత్రులు, నాలుక, పెదవుల కదలికలు, గాలి సరఫరా లోని అసమానతలను సరిచేయడం, వాటిని సమన్వయపరచటంతో పని చేయించ గలడం జరుగుతుంది, తద్వారా నత్తి ఉన్నవారు మామూలుగా మాట్లాడ గలుగుతారు. వాస్తవంగా జబ్బు కాదు. ఇబ్బంది మాత్రమే. మాటలు తడబడుతున్నా, ఆగుతూ, సాగుతూ ముక్కలు ముక్కలుగా వస్తున్నా నిపుణులను సంప్రదించాలి. స్పీచ్ థెరపీ చేస్తే నత్తి నూరు శాతం తగ్గుతుంది. వయస్సును బట్టి థెరపీ ఉంటుంది. స్పీచ్ ట్రెయినింగ్ ద్వారా సాధారణంగానే మాట్లాడేలా చేయవచ్చు. నత్తి ఉన్న పిల్లలు మాట్లాడుతున్నప్పుడు వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. వాళ్లను తొందర పెట్ట కూడదు. వాళ్లకు మాట మాట్లాడు తున్నప్పుడు నత్తి వస్తుంటే వాళ్ల తరఫున మనమే మాట్లాడ కూడదు. వాళ్ళు మాట్లాడు తుండగా మధ్యలోనే అందుకుని మాట్లాడ కూడదు. వాళ్లు చెప్పదలచు కున్నది పూర్తిగా చెప్పే వరకూ ఆగి వినాలి. వాళ్లను పూర్తిగా మాట్లాడ నిచ్చేలా ప్రోత్సహించాలి. స్పీచ్ ఫ్లుయెన్సీ, స్టామరింగ్ మాడిఫికేషన్ వంటి స్పీచ్థెరపీ ప్రక్రియల ద్వారా మంచి ప్రయోజనం ఉంటుంది. చాలా మంది భాషావేత్తలు, వక్తలు ప్రాక్టీస్ ద్వారా నత్తిని జయించిన వారు ఉన్నారు. నత్తిని అధిగమించాలి అనుకున్నవారు ఈఎన్టీ నిపుణులను, స్పీచ్ థెరపిస్టులను సంప్రదించాలి. అదే సమయంలో ఈ సమస్యకు ఇంట్లో కూడా కొన్ని సాధారణ విధానాలు మంచి మాదిరి పద్ధతులను ఉపయోగించి సమస్యను అధిగమించవచ్చు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# విద్యారంగంలో భారత దేశ ప్రగతి-సమీక్ష

భారతదేశంలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి ప్రారంభమైనప్పటి నుండి పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక అభివృద్ధి పంచవర్ష ప్రణాళికలు ముఖ్య ఉద్దేశాలుగా కొనసాగుతున్నాయి. స్వాతంత్రానంతరం రాజ్యాంగ నిర్మాణ సభను ఉద్దేశించే "పండిట్ జవహర్లాల్ నెహ్రూ మాట్లాడుతూ పేదరికాన్ని ఏమీ తెలియని తనాన్ని వ్యాధులను అవకాశాలను పొందడంలో ఉండే అసమానతలను అంతం చేసే తరుణం ఆసన్నమైందని" ఉద్ఘాటించారు. స్వాతంత్రానంతరం గడిచిన ఆరున్నర దశాబ్దాల కాలంలో భారతదేశం ఎంతో గుర్తించదగిన ప్రగతిని సాధించింది. జనాభాలో సగ భాగాన్ని ఆక్రమించిన పేదరికం ఇప్పుడు మూడింటి ఒక భాగం కంటే తక్కువ స్థాయిలోకి తగ్గింది. సుమారు 20% కంటే తక్కువ స్థాయిలో ఉంది న అక్షరాస్య రేటు 74 శాతానికి పెరిగింది. దేశంలో విలయ తాండవం ఆడిన మలేరియా పోలియో పెద్ద అమ్మవారు కలరా క్షయ మొదలైన వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం జరిగింది. దీనికి ప్రధాన హేతువు భారత దేశ విద్యా విధానమే.

**విద్యారంగంలో భారత దేశ ప్రగతి:**

అక్షరాస్యత ప్రాథమిక విద్య ద్వితీయ విద్య శాస్త్రీయ సాంకేతిక విద్య పెంపొందించడంలో భారతదేశం గడిచిన 65 సంవత్సరాలలో గణనీయమైన ప్రగతిని సాధించింది. 1951 వ సంవత్సరంలో 20 శాతం కంటే తక్కువగా ఉన్న మన దేశ అక్షరాస్య రేటు 2011 వ సంవత్సరం నాటికి నాలుగు రెట్ల కంటే ఎక్కువగా పెరిగింది అనగా 74% పెరిగింది. పురుష అక్షరాస్యత రేటు అదే వేగంతో పెరిగి 24.9 శాతం నుండి 82.14 శాతానికి చేరుకుంది. ఆసక్తికరంగా స్త్రీ అక్షరాస్యత రేటు ఇదే కాలంలో సుమారు 8 రెట్లు పెరిగి 7.9 శాతం నుంచి 65.64 శాతానికి అందుకుంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య అక్షరాస్యత రేట్లలో వ్యత్యాసాలు ఉన్నాయి. మొత్తం అక్షరాస్యతలో రాష్ట్ర కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 93.91 శాతం గా ఉంది. బీహార్ లో 2011 లెక్కల ప్రకారం అక్షరాస్యత అత్యల్పంగా 63.82 శాతంగా నమోదయింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో స్త్రీ, పురుష అక్షరాస్యతను పరిశీలించినట్లయితే వాటిలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి .2011 వ సంవత్సరం గణాంకాల ప్రకారం స్త్రీ అక్షరాస్య రేటు అత్యల్పంగా బీహార్లో 53.3 శాతంగా అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 92.0 నమోదయింది. అక్షరాస్యత లో స్త్రీ పురుషుల మధ్య ఉండే అంతరం రాజస్థాన్ రాష్ట్రంలో అత్యధికంగానూ 27.8% గానూ అత్యల్పంగా బీహార్ లో 4.0 సాధంగాను నమోదయింది. అక్షరాస్యతలో ముఖ్యంగా స్త్రీ అక్షరాస్యత స్థాయిని పెంపొందించడంలో భారతదేశ వైఫల్యానికి ప్రభుత్వం ఒక అనువైన విధానాన్ని అనుసరించకపోవడమే కారణమని కొందరు విద్యావేత్తలు పేర్కొన్నారు.

**ప్రాథమిక విద్య:**

అక్షరాసత రేట్లు ఆశించిన ప్రగతిని సాధించకపోవడానికి ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడం కారణమని చెప్పవచ్చు. భారత రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాల ప్రకారం 6 బి14 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ప్రాథమిక విద్యను బోధించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఇదే విషయాన్ని 1968 సంవత్సరంలో ఏర్పాటు చేసిన కొఠారి సంఘం కూడా ధృవీకరించింది. 2011 సంవత్సరం నాటికి ఎంపిక చేసిన కొన్ని భారత దేశ రాష్ట్రాలలో ప్రాథమిక పాఠశాలలో స్థూలంగా నమోదైన పిల్లల హాజరై శాతాన్ని మనము గమనించవచ్చు. ప్రాథమిక విద్య కున్న రాజ్యాంగపరమైన నిబంధనలకు అనుగుణంగా చట్టబద్ధత కల్పించే ఉద్దేశంతో 6బినుండి 14 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య నిర్బంధ విద్యా హక్కును కల్పించడానికి విద్యాహక్కు చట్టాన్ని 2009వ సంవత్సరంలో ఆమోదించడం జరిగింది. 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21బిఎ అనే కొత్త అధికరణ చేర్చి 6 బి14 వయసు పిల్లలకు విద్యపై ప్రాథమిక హక్కును కల్పించడం జరిగింది. ఈ చట్టం 2010 నుండి భారతదేశంలో అమలులోకి వచ్చింది. ఇందులో 2010 బి11 సంవత్సరంలో భారతదేశం అంతటా 7.48 లక్షల బాలబాలుర ప్రాథమిక విద్యా పాఠశాలలో 4.48 లక్షల మాధ్యమిక ఉన్నత పాఠశాలలో 1,28,370 ఉన్నత పాఠశాలలో 71,000, మరియు 814 జూనియర్ కళాశాలలో ఉన్నాయి. పాఠశాలల సంఖ్యను పెంచడంతోపాటు ఉపాధ్యాయులను పాఠశాల అవస్థాపన సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. విద్యా వ్యవస్థలో భారతదేశం సాధించిన ఇంకొక ముఖ్యమైన సాధన శాస్త్రీయ సాంకేతిక విద్యాసంస్థలను భారీ ఎత్తున స్థాపించి సాపేక్షికంగా తక్కువ వ్యయంతో ప్రజలకు ఉన్నత విద్యను అందించడం. భారతదేశం అంతట 2011 సంవత్సరం నుండి 27,850 సంస్థలను ,పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అత్యధికంగా 4686 కళాశాలలతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆర్థిక అభివృద్ధిలో సాంకేతిక విద్య పాత్రను గుర్తించిన వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ విద్యను అభిలషించే కళాశాలలతో పాటు శాస్త్రీయ సాంకేతిక విద్యను బోధించే పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలను వైద్య కళాశాలను వ్యవసాయ కళాశాలలను పెద్ద సంఖ్యలో స్థాపించారు.

**పరిశోధన సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు:**

జాతీయ పరిశోధన సంస్థలు విశ్వవిద్యాలయ స్థాపనలో భారత దేశం వెనుకబడు వేయలేదు. 2011 విద్యాసంవత్సరాల నాటికి భారతదేశం అంతట 436 జాతీయ ప్రాధాన్యత పొందిన పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో అత్యధికంగా 43 తమిళనాడులో ఉన్నాయి. మహారాష్ట్రలో 42 సంస్థలతో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించగా, ఉత్తరప్రదేశ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్రమంగా 36, 31 సంస్థలతో మూడు నాలుగో స్థానాల్లో ఉన్నాయి. ఉన్నత విద్యలో భారతదేశం గట్టి ఫలితాలను సాధించిందని చెప్పవచ్చు. సగటు వ్యయం దృష్ట్యా పరిశీలించినట్లయితే కూడా భారతదేశం ఇతర దేశాల కంటే మెరుగైన స్థితిలోనే ఉంది. భారతదేశ ఉన్నత విద్యలో పరిశోధనలో నాణ్యత బాగా పెరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలైన శ్రీలంక సింగపూర్ తైవాన్ మొదలైన దేశాల విద్యతో పోల్చినట్లయితే నాణ్యతలో భారత దేశ విద్యారంగం కాస్తంత వెనుకబడి ఉంది. దీని సరిదిద్దడానికి 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రభుత్వాలు ప్రయత్నాలు చేశాయి.

**విద్యకు ప్రభుత్వాలు తీసుకుంటూనే చర్యలు:**

1. సర్వ శిక్ష అభియాన్ 2. మధ్యాహ్న భోజన పథకం. సర్వ శిక్ష అభియాన్: ప్రాథమిక విద్యను విశ్వవ్యాప్తం చేయడానికి భారత దేశంలో అమలుపరిచే అతి పెద్ద పథకం సర్వ శిక్ష అభియాన్. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2000బి నుండి 2001 సంవత్సరం నుండి అమలుపరుస్తుంది. ప్రాథమిక విద్యను భారతదేశంలోని ప్రతి పౌరుల అందరికీ అందుబాటులోకి తేవడం విద్యార్థులను విద్యలో కొనసాగించడం విద్యార్థి లింగ సాంఘిక అంతరాలను పూరించడం విద్యార్థులు గ్రహించు స్థాయిని పెంపొందించడం ఈ యొక్క పథకం ముఖ్య ఉద్దేశం. విద్యకు సంబంధించి ఇదివరకు అమల్లో ఉన్న కొన్ని పథకాలను ఇందులో విలీనం చేయడం జరిగింది. వీటిలో ముఖ్యమైనది ప్రాథమిక స్థాయి జాతీయ బాలికల విద్యా పథకం, కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయ పథకం .11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ పథకానికి రూ 71 వేల కోట్ల రూపాయల కేటాయించినప్పటికీ రూ 77,586 కోట్లను మంజూరు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా 2011బి 2012 సంవత్సరం వరకు సాధించిన ప్రగతి అద్భుతమైనది.

**మధ్యాహ్న భోజన పథకం:** రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా పిల్లల పోష్టిక స్థాయిని పెంపొందించి ఆరోగ్యకరంగా చేసే ఉద్దేశంతో 1995వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. పిల్లల నమోదుకు పెంచడం వారి విద్య కొనసాగేలాచేయడం వారి హాజరు స్థాయిని పెంచడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల ద్వారా ఈ పథకం అమలు చేయబడుతుంది. స్థానిక స్థాయిలో పాఠశాల యాజమాన్య గ్రామ విద్యా కమిటీలు పంచాయతీరాజ్ వ్యవస్థలు స్వయం సహాయక బృందాలు ఈ పథకాన్ని నిర్వహిస్తున్నాయి. 2010బి 11 సంవత్సరాల నుండి 7.18 కోట్ల ప్రాథమిక విద్యా పిల్లలు 3.36 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, పిల్లలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. జాతీయ స్థాయిలో సగటున 72 శాతం పిల్లలు ప్రయోజనం పొందినప్పటికీ బీహార్ రాష్ట్రంలో 43% ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 57% జార్ఖండ్లో 58% పిల్లలు మాత్రమే ఈ పథకం ద్వారా ప్రయోజనాన్ని పొందగలుగుతున్నారు. కానీ మరికొన్ని రాష్ట్రాలు జాతీయ స్థాయి సంఖ్యలకంటే మించి ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందగలిగారు. ఒరిస్సా రాష్ట్రంలో 82% ఛత్తీస్గఢ్ లో 83 శాతం పిల్లలు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అత్యధిక ప్రయోజనాన్ని పొందగలుగుతున్నారు. ఉమ్మడి రాష్ట్రమైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రస్తుత విద్యారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. విద్యలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లు పోటీపడుతూ నువ్వా నేనా అన్నట్లుగా పోటీ తో సౌకర్యాలతో విద్యా వ్యవస్థను గాడిన పెడుతుండడం హర్షణీయం.

పందిరి శ్రీనివాసులు, ఉస్మానియా యూనివర్సిటీ...

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీకి వ్యతిరేకంగా, పాలక వర్గాల దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ, గిరిజన హక్కుల కోసం 'జల్-జంగిల్-జమీన్' నినాదంతో మడమ తిప్పని పోరాటాలు చేసి, ప్రాణాలర్పించిన పోరాట యోధుడు కొమురం భీం. గిరిజన గోండు తెగకు చెందిన కొమురం చిన్నూ, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించి, ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు, జోడే ఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించి, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమురం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున వీరమరణం పొందాడు భీం. కొమురం భీం స్ఫూర్తితో...దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్లు, తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అస్పృశ్యత దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితుల్లో, తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో అలసిపోని వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు ప్రపుల్లమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేదాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవుల్లో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు ఉన్నట్లు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయ భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో షెడ్యూల్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయ గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో, నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగునీటి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ ఆమాయామ్యే కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం లీరీ స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. అలా గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యం. అత్యవసరం.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# కనీస అవసరాలకు పునాదిగా శక్తి వినియోగం

విద్యుత్తు వెలుగులేని గృహం సూర్యుడు లేని భూగ్రహంతో సమానం. డిజిటల్ యుగంలో మనుషుల్ని నడిపే ఏకైక సాధనం శక్తి మాత్రమే. స్మార్ట్ ఫోన్ పలకాలన్నా, కరెంట్ బల్బు వెలుగులు చిమ్మాలన్నా, టీవీ బొమ్మ ఆడాలన్నా, విద్యుత్తు వాహనం నడవాలన్నా, విశ్వాన్ని కుగ్రామం చేయాలన్నా, ప్రయాణం చేయాలన్నా, బాయి మోటారు సాగు తాగు నీరు తోడాలన్నా, ప్రగతి పరుగులు పెట్టాలన్నా, కిచెన్ ఉపకరణాలు నడవాలన్నా, పరిశ్రమలు ఉత్పత్తి చేయాలన్నా, ప్రపంచ మానవాళి ఊపిరి పీల్చాలన్నా, సంతోషికి ముద్ద దిగాలన్నా, వైద్యులు ఆపరేషన్ చేయాలన్నా, చివరికి శవ దహనం చేయాలన్నా కావలసింది ఒకే ఏదో ఒక శక్తి రూపం, సర్వ కార్య సాధకం. అది ప్రత్యామ్నాయం లేని ప్రగతిరథం. పవర్ లేని జీవితం చీకటిమయం. గృహ, పారిశ్రామిక, రవాణా, కార్యాలయ రంగాల్లో శక్తి వినియోగం అనివార్యమైంది. నాటి రాతియుగం నుంచి నేటి నానో డిజిటల్ యుగం వరకు నరులను నడిపించేది శక్తి, పవర్ లేదా విద్యుత్ ఒక్కటే మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 850 మిలియన్ల ప్రజలకు విద్యుత్తు సదుపాయం లేదని, 3.5 బిలియన్ల ప్రజలకు క్లీన్ కుకింగ్ ఎనర్జీ అందుబాటులో లేదని తెలుస్తున్నది.

**సగటు శక్తి వినియోగమే అభివృద్ధికి సూచిక:**

ఆధునిక మానవుని దినచర్యలో అనుక్షణం శక్తి వినియోగం తప్పనిసరి. తలసరి శక్తి వినియోగం ఆధారంగా దేశ ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆధునిక స్థితికి ప్రపంచం చేరిన రోజులివి. దేశంలోని జనాభా సగటున వాడే శక్తి పరిమాణాన్ని బట్టి దేశ సంపన్నత లేదా ప్రగతి రేటు వివరించబడుతున్నది. శక్తి ఉత్పత్తి, వాడకం, సేవల విస్తరణతో దేశ భవిష్యత్తు నిర్ధారించ బడుతుంది. భూమాతకు ప్రసాదించిన అతి గొప్ప సహజ శక్తి వనరు సూర్యుడే. శక్తి వనరుల్లో తరిగే సాంప్రదాయ (పునరుత్పాదకం కాలేని) నాన్రెన్యువబుల్ శిలాజ ఇంధనాలు (బొగ్గు, వంట చెరుకు, పెట్రోలియం, సహజ వాయువు లాంటివి), తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధనాలు (సౌరశక్తి, పవనశక్తి, అలలశక్తి, భూతాపం, బయోమాస్ లాంటివి) ఉంటాయి. పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, రవాణ, వ్యవసాయ, గృహావసరాలు వంటి రంగాల్లో శక్తి వినియోగమే వాటికి ప్రాణ సమానం. విద్యుచ్ఛక్తితోనే గ్రామీణ వ్యవసాయాధార ప్రగతి సహితం సుసాధ్యపడుతుంది.

**ప్రపంచ శక్తి దినం-2025:**

తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధన వినియోగం జరుగుతున్నప్పటికీ, వీటితో వ్యర్థారణానికి, జీవ మనుగడకు హాని కలుగుట అనివార్యమని గమనించాలి. శిలాజ ఇంధనాల వాడకంతో అడవుల నరికివేత, ఇంధన నిల్వల తరుగుతూ కొరత ఏర్పడడం, పర్యావరణ కలుషితం, అనారోగ్యం, జీవవైవిధ్యానికి విఘాతం లాంటి దుష్ఫలితాలు ఏర్పడతాయి. శిలాజ ఇంధన వినియోగాలను తగ్గిస్తూ, భవిష్యత్తులో ఆశాజనకమైన పర్యావరణహిత సాంప్రదాయేతర పునరుత్పాదక వనరుల ద్వారా ఉత్పత్తి చేయడానికి శక్తి వనరుల వాడకాన్ని ఆశాజనకంగా తగ్గించాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి వనరుల వాడకం, శక్తి ఉత్పత్తి, ఇంధన వనరులను ఆదా చేస్తూ శక్తి వినియోగించడం, శక్తి ప్రాధాన్యతను వివరించడం లాంటి అనేక అంశాలను సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు వరల్డ్ ఎనర్జీ ఫోరం చొరవతో ప్రతి యేటా 22 అక్టోబర్ రోజున "ప్రపంచ శక్తి దినం ' పాటిస్తారు.

**విద్యుత్ వెలుగుల భారతం:** ఇండియాలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చరిత్ర డార్జిలింగ్లో 1897లో ప్రారంభమైంది. 1902లో ప్రథమ హైడ్రోపవర్ స్టేషన్ శివసముద్రం, కర్నాటకలో వెలిసింది. స్వాతంత్ర్యానంతరం శక్తి మంత్రిత్వశాఖ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపన, రవాణా, పంపిణీ చేయడం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. యన్టిపిసి, యన్హెచ్పిసి, యన్ఈఈపిసి, పిజిసిఐఎల్, యన్పిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలు క్రియాశీలంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణ పంపిణీల పని చేస్తున్నాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ, పవర్ ప్రొడక్షన్కు సహకరిస్తోంది.

**విద్యుత్తును ఆదా చేద్దాం:** విద్యుత్తును ఆదా చేయడం ఉత్పత్తి చేయడంతో సమానమని ప్రతి ఒక్కరు భావించాలి. అనవసర విద్యుత్ వాడకాన్ని విసర్జనలో తగ్గించాలి. గృహాల్లో వ్యర్థంగా నడుస్తున్న ఫ్యాన్లు, లైట్లు, ఏసి, నీటి కులాయిలను ఆపేయాలి. వాహనాలను కాలక్షేప పనులకు వినియోగించ రాదు. ప్రజా రవాణాను అధికంగా వాడుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించుకునే ఎల్ఈడి బల్బులను, శక్తిని ఆదా చేసే ఫ్రిజ్, ఏసి, వాషింగ్ మిషిన్లను వాడాలి. శక్తి వినియోగం తక్కువగా ఉండే దిన చర్యను పాటించాలి. పవర్ లేని సమాజం ఆర్థిక సంక్షోభంలో అవస్థలు పడుతుందని తెలుసుకోవాలి. జీవన ప్రమాణాలను పెంచేది శక్తి వినియోగం మాత్రమే. ప్రతి ఇంటికి సౌరశక్తిని వినియోగించాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# కీళ్ల నొప్పులు పోగొట్టే బ్రహ్మాస్త్రం

## ఇలా చేస్తే యూరిక్ యాసిడ్ ఆవిరైపోవాల్సిందే



మారిన పరిస్థితులు.. చెడు ఆహారం పదార్థాలు, వేగవంతమైన జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అందుకే.. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని..మంచి జీవనశైలిని అవలంభించాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. ఇటీవలి కాలంలో చాలా మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో యూరిక్ యాసిడ్ సమస్య ఒకటి. యూరిక్ యాసిడ్ సమస్య ఉన్నవారిలో.. యూ రిక్ యాసిడ్ స్ఫటికాల రూపంలో కీళ్లలో పేరుకుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది.ముందుగా చెప్పినట్లుగా, యూరిక్ యాసిడ్ చెడు ఆహారం.. జీవనశైలి కారణంగా ఏర్పడుతుంది. ఉదాహరణకు, రెడ్ మీట్ – ఆల్కహాల్ వంటి ఆహారాలలో పుష్కలంగా ఉండే ప్యూరిన్లు విచ్ఛిన్నమైనప్పుడు శరీరంలో యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. అయితే, మం దులకు బదులుగా, కొన్ని ఆహారాలు కీళ్లలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను సహజంగా కరిగించగలవని నిపుణులు చెబుతున్నారు.. అవేంటో తెలుసుకుందాం..

**నిమ్మకాయ నీరు:** నిమ్మకాయలలోని పోషకాలు రక్తంలోని యూరిక్ ఆమ్లాన్ని తటస్థీకరించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్‌లో 2017లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ఉదయం ఖాళీ కడుపుతో సగం నిమ్మకాయ రసంతో ఒక గ్లాసు గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కీళ్లలోని యూరిక్ ఆమ్ల స్ఫటికాలను కరిగిం చవచ్చు.

**ధనియాలు:** ధనియాలు (కొత్తిమీర గింజలు) శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. సహజ మూత్ర విసర్జనగా కూడా పనిచేస్తాయి.. గౌట్/ యూరిక్ యాసిడ్ సమస్యలతో బాధపడే వారికి ఇవి ఒక వరంలా చేస్తాయి. కొత్తిమీర గింజలను ఉపయోగించి కషాయం తయారు చేసి త్రాగడం గౌట్ తో బాధపడేవారికి ఒక వరమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**గ్రీన్ టీ:** కాటెచిన్స్ అధికంగా ఉండే గ్రీన్ టీ బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కీళ్లలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను నిమిషాల్లో కరిగిం చడంలో ప్రభావవంతంగా ఉంటాయి. గౌట్ సమస్యలు ఉన్నవారు, రోజుకు రెండుసార్లు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**కీర దోసకాయ:** అన్ని సీజన్లలో చాలా సులభంగా లభించే కీర దోసకాయలో చాలా నీరు, అలాగే మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. రోజంతా తరచుగా దోసకాయ తినడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు ఏర్పడకుండా నిరోధించడంలో ప్రభావవంతంగా ఉంటుంది.

**యాపిల్స్:** రోజుకు ఒక ఆపిల్ తినడం వల్ల వైద్యుడిని దూరంగా ఉండవచ్చని.. చాలా మంది చెప్పడం మీరు వినే ఉంటారు. ఫైబర్ –విటమిన్లు సమృద్ధిగా ఉన్న యాపిల్స్ శరీరంలో యూరిక్ యాసిడ్ పేరుకుపోకుండా నిరోధించగలవని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..









# పొట్ట తగ్గాలంటే...

ప్రస్తుత కాలంలో చాలా మంది అధిక బరువు (ఊబకాయం)తో బాధపడుతున్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో .. బరువును తగ్గించుకునేందుకు జిమ్‌లలో వర్కౌట్లు చేయడం..డైటింగ్ ను అనుసరించడం లాంటివి చేస్తున్నారు. అయితే.. బరువును తగ్గించే ఆహారాల్లో పెరుగు, చియా గింజలు కూడా అద్భుతంగా పనిచేస్తాయని డైటీషియన్లు చెబుతున్నారు. పెరుగు చియా గింజలు రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. రెండింటినీ కలిపి తింటే, అది సూపర్‌ఫుడ్‌గా పనిచేస్తుంది. చియా గింజల్లో ప్రోటీన్, ఫైబర్, ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు అనేక పోషకాలు ఉంటాయి. అదే సమయంలో, పెరుగు ప్రోబయోటిక్స్, కాల్షియం, ప్రోటీన్లకు మంచి మూలం. పెరుగు – చియా విత్తనాల కలయిక జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా.. బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెంచడంతో పాటు.. చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. పెరుగుతో చియా విత్తనాలను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం..

**జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది:**
పెరుగు – చియా గింజలలోని ప్రోబయోటిక్స్ ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. చియా గింజలు నీటిలో ఉబ్బి జెల్ లాంటి స్థితిని ఏర్పరుస్తాయి.. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పెరుగుతో కలిపి తినడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. కడుపు సమస్యలు తగ్గుతాయి.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది:**
మీరు బరువు తగ్గాలనుకుంటే, పెరుగు %-% చియా విత్తనాల కలయిక మీకు మంచి ఎంపిక. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది.. ఇంకా అనారోగ్యకరమైన ఆహార కోరికలను తగ్గిస్తుంది. పెరుగులోని ప్రోటీన్ జీవక్రియను పెంచుతుంది.. తద్వారా కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.. ఇది బొడ్డు కొవ్వును కరిగిస్తుంది.

**ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది:**
పెరుగు కాల్షియానికి అద్భుతమైన మూలం.. ఇది ఎముకలు – దంతాలను బలపరుస్తుంది. చియా విత్తనాలలో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి ఖనిజాలు కూడా కనిపిస్తాయి.. ఇవి ఎముక సాంద్రతను పెంచడంలో సహాయపడతాయి. అందువల్ల, పెరుగు – చియా విత్తనాలను తినడం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులను నివారించవచ్చు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:**
పెరుగులో ఉండే మంచి బ్యాక్టీరియా శరీర వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు.. ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి వాపును తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల జలుబు %-% ఇతర ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గుతుంది.

**చర్మం – జుట్టుకు ప్రయోజనకరమైనది:**
పెరుగు – చియా గింజలు చర్మానికి చాలా మేలు చేస్తాయి. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మాన్ని తేమ చేస్తుంది మరియు దాని మెరుపును పెంచుతుంది. చియా విత్తనాలలోని ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు చర్మపు మంటను తగ్గిస్తాయి. మొటిమలు మరియు ముడతలను నివారిస్తాయి. జుట్టు బలంగా మరియు మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

**శరీరానికి శక్తిని అందిస్తుంది:**
చియా విత్తనాలలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి.. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. పెరుగుతో వీటిని తినడం వల్ల శరీరానికి ఎక్కువ కాలం శక్తి లభిస్తుంది. ఇది అలసటను తగ్గిస్తుంది. ఇంకా శక్తిని పెంచుతుంది. అథ్లెట్లు – ఫిట్‌నెస్ ఔత్సాహికులకు ఇది మంచి స్నాక్ ఎంపిక..

**మధుమేహాన్ని నియంత్రిస్తుంది:**
చియా గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఎందుకంటే వాటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. పెరుగులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. అందువల్ల, డయాబెటిస్ నిర్వహణలో ప్రయోజనకరంగా ఉంటుంది.

## నిద్రపోయే ముందు నీళ్లు తాగుతున్నారా..?



ప్రతిరోజు రాత్రి నిద్రపోవడానికి ముందు ఒక గ్లాసు నీళ్లు తాగితే తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు.నీళ్లు రక్తప్రసరణను సమతుల్యం చేయడానికి హెల్ప్ చేస్తాయి. రాత్రిపూట నీళ్లు తాగితే హార్ట్ ఎటాక్ ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజు రాత్రి నిద్రపోయే ముందు నీళ్లు తాగితే చర్మ కణాలకు తేమ కలుగుతుంది. చర్మం తాజాగా, అందంగా ఉంటుంది.సరిపడా నీళ్లు తాగితే బాడీ హైడ్రేట్‌గా ఉండి మెదడు బాగా పనిచేస్తుంది. రాత్రి నీళ్లు తాగితే నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. రోజు రాత్రి నిద్రపోవడానికి ముందు నీళ్లు తాగితే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పుల నుంచి ఈజీగా ఉపశమనం పొందవచ్చు. రాత్రి నిద్రపోయే ముందు నీళ్లు తాగితే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. వ్యర్థ పదార్థాలు తొలగిపోవడంతో కిడ్నీలో మలినాలు ఏర్పడకుండా ఉంటాయి. రాత్రి నిద్రపోవడానికి ముందు నీళ్లు తాగితే బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది. బరువు తగ్గాలనుకునే వారు పడుకునే ముందు ఓ గ్లాస్ వాటర్ తాగడం మంచిది.రాత్రిపూట నీళ్లు తాగితే కాలేయం డిటాక్స్ అవుతుంది. తద్వారా వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఆరోగ్యంగా ఉంటారు. రాత్రిపూట నిద్రపోయే ముందు నీళ్లు తాగితే శరీర ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో తాగితే మంచిది. కానీ, రాత్రి పూట నీళ్లు మరీ ఎక్కువగా తాగటం కూడా మంచిది కాదు.




## మీ ముద్దుల కుమార్తెకు రూ.70 లక్షలు ఇవ్వాలనుకుంటున్నారా?




చాలా మందికి తమ కుమార్తెలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కలలు కంటూ ఉంటారు. కానీ, సరైన సంపాదన లేక వారి కలలను చంపుకుంటూ ఉంటారు. కానీ, ఒక మంచి ప్లానింగ్ ఉంటే..చిన్న చిన్న మొత్తంలో పొదుపు చేస్తూ ఏకంగా రూ.70 లక్షలు మీ ముద్దుల కూతురికి గిఫ్ట్‌గా ఇవ్వొచ్చు. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం.. సుకన్య సమృద్ధి యోజన కింద, మీరు సంవత్సరానికి కేవలం రూ.250తో ప్రారంభించి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.ఈ పథకం దీర్ఘకాలికమైనది, కానీ వడ్డీ రేటు (8.2 శాతం) చివరికి గణనీయమైన మొత్తాన్ని అందిస్తుంది. మీ కుమార్తె భవిష్యత్తును సురక్షితం చేస్తుంది. మీరు మీ కుమార్తె ఖాతాలో సంవత్సరానికి రూ.1.5 లక్షలు వరుసగా 15 సంవత్సరాలు జమ చేస్తే, స్కీమ్ మెచ్యూరిటీ తర్వాత మీరు సుమారు రూ.70 లక్షల కార్పస్‌ను కూడబెట్టుకోవచ్చు. ఈ నిధిని రుణం లేకుండా మీ కుమార్తె ఉన్నత విద్య లేదా వివాహం వంటి ప్రధాన ఖర్చులను కవర్ చేయడానికి ఉపయోగించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం వల్ల ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి. దీని అర్థం మీరు మీ కుమార్తె కోసం పొదుపు చేయడమే కాకుండా మీ పన్నులను కూడా ఆదా చేస్తున్నారు.పొదుపుతో పాటు పన్ను ఆదా వంటి అదనపు ప్రయోజనాలను ఈ పథకం అందిస్తుంది. అనేది పూర్తిగా ప్రభుత్వ మద్దతు కలిగిన పథకం, అంటే ఇది రిస్క్ లేనిది. పోస్టాఫీసులు లేదా అధీకృత బ్యాంకుల ద్వారా తెరవబడిన ఈ ఖాతా పూర్తిగా సురక్షితమైనది, మార్కెట్ అస్థిరతల ద్వారా ప్రభావితం కాదు. ఖాతా తెరవడానికి, మీకు కావలసిందల్లా అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, ఆమె తల్లిదండ్రుల, ఆమె పాస్‌బుక్, ఒక ఫోటో. పోస్టాఫీసు లేదా బ్యాంకుకు వెళ్లి, ఫారమ్ నింపి, రూ.250 డిపాజిట్ చేయండి. కుమార్తె భవిష్యత్తు ఇప్పుడు సురక్షితంగా ఉంది.

# దీపావళికి స్వదేశీ మంత్రా సూపర్ సక్సెస్..!



చైనాకు గట్టి షాక్.. ఇలాగే కొనసాగితే..
ఈ సంవత్సరం దీపావళి భారత ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త వెలుగు ఇచ్చింది. దేశ మార్కెట్లు మునుపటి అమ్మకాల రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ నివేదిక ప్రకారం..ఈ పండుగ సీజన్‌లో భారతదేశం రికార్డు స్థాయిలో రూ.6.05 లక్షల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. ఈ నంబర్ చాలా పెద్దది, ఇది దేశ వ్యాపార చరిత్రలో అతిపెద్ద పండుగ అమ్మకంగా మారింది. ఈ అపూర్వమైన విజయం మార్కెట్లను పునరుజ్జీవింపజేయడమే కాకుండా "ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తికి అద్భుతమైన విజయం కూడా. పరిశోధన విభాగం నిర్వహించిన ఈ సర్వేలో దేశవ్యాప్తంగా 60 ప్రధాన నగరాలు, అన్ని రాష్ట్ర రాజధానులు, టైర్–2, టైర్–3 నగరాలు ఉన్నాయి.
87 శాతం మంది చైనా వస్తువులకు 'నో'
ఈ రికార్డు స్థాయి అమ్మకాల వెనుక ఉన్న అతిపెద్ద శక్తి ఓకల్ ఫర్ లోకల్ అనే చెప్పాలి. %జూ×ు% జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓకల్ ఫర్ లోకల్, స్వదేశీ దీపావళి కోసం ఇచ్చిన పిలుపు వ్యాపారులు, వినియోగదారులిద్దరినీ అపూర్వమైన రీతిలో ప్రేరేపించిందని అన్నారు. ప్రధాని విజ్ఞప్తి ప్రజలపై ఎంతగానో ప్రభావం చూపించింది. సర్వేలో పాల్గొన్న 87 శాతం మంది వినియోగదారులు విదేశీ, ముఖ్యంగా చైనీస్ ఉత్పత్తుల కంటే భారతీయ వస్తువులను కొనడానికే ఇష్టపడ్డారు. దీని ప్రత్యక్ష ఫలితంగా, చైనా ఉత్పత్తులకు డిమాండ్ బాగా తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే భారతదేశంలో తయారైన వస్తువుల అమ్మకాలు 25 శాతం పెరిగాయని వ్యాపారులు స్వయంగా నివేదించారు. ఈ మార్పు కేవలం ఆర్థిక గణాంకాలు మాత్రమే కాదు, మార్కెట్‌ను మార్చిన జాతీయవాదం, స్వదేశీ గర్వం స్పష్టమైన తరంగాన్ని ప్రతిబింబిస్తుంది.
చిన్న వ్యాపారులకు గొప్ప పునరాగమనం
ఈ దీపావళి అమ్మకాలలో అత్యంత ఆసక్తికరమైన, ముఖ్యమైన అంశం ఏమిటంటే.. కార్పొరేట్యేతర వ్యాపారాలు – మన సాంప్రదాయ మార్కెట్లు, చిన్న వ్యాపారులు రూ.6.05 లక్షల కోట్ల టర్నోవర్‌లో సుమారు 85 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఈ గణాంకాలు భారతీయ రిటైల్ మార్కెట్ నిజమైన బలాన్ని, లోతైన మూలాలకు నిదర్శనం. పెద్ద ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, మాల్స్ ఉన్నప్పటికీ, భారతదేశ సగటు వ్యాపారి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాడని ఇది రుజువు చేస్తోంది. గత సంవత్సరం దీపావళి మొత్తం రూ.4.25 లక్షల కోట్ల వాణిజ్యాన్ని సృష్టించింది. ఈ సంవత్సరం 25 శాతం వృద్ధి పొందింది.

# ఒక్క ఈఎంఐ లేట్‌గా కట్టినా.. ఇంత లాస్ అవుతుందా?




డబ్బు అవసరం అయినప్పుడు చాలా మంది పర్సనల్ లోన్ తీసుకుంటూ ఉంటారు. అయితే కొన్నిసార్లు డబ్బు లేనప్పుడు ఒక ఈఎంఐ దాటవేసి వచ్చే నెల చెల్లిస్తాను అని అనుకుంటారు.ఒక్క ఈఎంఐ కదా ఏం కాదులే అనుకుంటారు. కానీ, నిజానికి అది చాలా నష్టం కలిగిస్తుంది. జరిమానాలు, ఆలస్య ఛార్జీలు పడతాయి. మీ బౌన్స్ అయిన వెంటనే, రుణదాత (బ్యాంక్) వెంటనే దానిని క్రెడిట్ బ్యూరోకు నివేదిస్తుంది. ఒకే ఒక డిఫాల్ట్ మీ క్రెడిట్ స్కోర్ వేగంగా పడిపోవడానికి కారణమవుతుంది. తక్కువ స్కోరు భవిష్యత్తులో కొత్త లోన్ లేదా క్రెడిట్ కార్డ్ పొందడం దాదాపు అసాధ్యం చేస్తుంది. ఒక వేల పొందినా అది చాలా ఎక్కువ వడ్డీ రేటుతో వస్తుంది.అప్పు అనేది ఆర్థిక భారం మాత్రమే కాదు, మానసిక భారం కూడా. ఆలస్యంగా చెల్లించాల్సిన ఈఎంఐల ఒత్తిడి మీ నిద్రను దోచేస్తుంది. ఇంకా దారుణంగా బ్యాంకు లేదా రికవరీ ఏజెంట్ నుండి నిరంతరం వచ్చే కాల్స్ మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు, రుణం అవసరమైన ప్రయోజనం కోసం (వైద్య చికిత్స లేదా విద్య వంటివి) తీసుకున్నప్పటికీ.చాలా మంది ఊహించని ఖర్చులు (వైద్య అత్యవసర పరిస్థితి వంటివి) ఎదుర్కోవడం వల్ల లేదా వారి క్రెడిట్ కార్డులను బాధ్యతారహితంగా ఉపయోగించడం వల్ల ఇబ్బందుల్లో పడతారు. అధిక వడ్డీ ఉన్న వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను చాలా మంది పూర్తిగా అర్థం చేసుకోలేరు. సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల చిన్న అప్పులు కూడా ముఖ్యమైన సమస్యలుగా మారతాయి.దీన్ని నివారించడానికి మొదటి అడుగు మీ పరిస్థితిని గుర్తించి వెంటనే మీ రుణదాత (బ్యాంక్)తో మాట్లాడటం. భయపడవద్దు పునర్నిర్మాణం గురించి చర్చించండి ముఖ్యంగా, పాత రుణాన్ని తిరిగి చెల్లించడానికి కొత్త రుణం తీసుకోకుండా ఉండండిబీ ఇది తరచుగా సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది!ఇప్పుడు మీ బడ్జెట్‌ను ఫిక్స్ చేయడం ముఖ్యం. అనవసరమైన ఖర్చులను ఆపివేసి, ముందుగా అత్యంత ఖరీదైన రుణాలను చెల్లించండి. మీరు మీరే ప్రణాళిక వేసుకోలేకపోతే, ఆర్థిక సలహాదారుడి సహాయం తీసుకోండి. అధిక వడ్డీ EMIలను వీలైనంత త్వరగా వదిలించుకోవడానికి ప్రయత్నించండి.

## దీపావళికి కొన్ని నిమిషాల్లోనే రూ.67 కోట్ల లాభం!



దేశంలోని ప్రముఖ స్టాక్ ఇన్వెస్టర్లలో ఒకరైన రేఖ ఝున్‌ఝున్‌వాలాకు ఈ దీపావళి మొదటి రోజున అద్భుతమైన యోగం లభించింది. ఈరోజు రేఖ ఫెడరల్ బ్యాంక్ షేర్ల నుండి రూ.67 కోట్ల లాభం పొందింది.అది కూడా కొన్ని నిమిషాల్లోనే ఆమె సంపద పెరిగింది. రేఖ ఝున్‌ఝున్‌వాలా ఫెడరల్ బ్యాంక్‌లో 2.42 వాటాలను కలిగి ఉంది. ఆమె ఫెడరల్ బ్యాంక్‌లో దాదాపు 5.90 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ షేర్ ధర పెరుగుదల కారణంగా రేఖ ఝున్‌ఝున్‌వాలా సంపద విలువ కూడా పెరిగింది. ఫెడరల్ బ్యాంక్‌లో రేఖ వాటా రూ. 67 కోట్లు పెరిగింది. రేఖ ఇటీవల మరణించిన పెట్టుబడిదారు రాకేష్ ఝున్‌ఝున్‌వాలా భార్య. ఆమె తన భర్త పెట్టుబడులను కొనసాగిస్తోంది.ఫెడరల్ బ్యాంక్ మొత్తం ఈక్విటీ సంపద లేదా మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 53,976 కోట్లకు పెరిగింది. సోమవారం అత్యధికంగా ట్రేడ్ అయిన స్టాక్‌లలో ఫెడరల్ బ్యాంక్ ఒకటి. ఈ బ్యాంక్ 5.22 లక్షల షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడ్ అయ్యాయి.

**ఫెడరల్ బ్యాంక్ షేర్లకు ఎందుకు అంత డిమాండ్ ఉంది?**
ఈసారి రెండవ త్రైమాసికంలో (జూలై–సెప్టెంబర్ 2025) ఫెడరల్ బ్యాంక్ మంచి ఫలితాలను ఇచ్చింది. దీని ఆదాయం, లాభం పెరిగింది. అందరూ ఊహించిన దానికంటే ఎక్కువ వ్యాపారం జరిగింది. భవిష్యత్తుపై అంచనాలు కూడా పెరిగాయి. పెట్టుబడిదారులలో మరింత నమ్మకం పెరగడానికి ఇదే కారణం కావచ్చు.

## ప్రతిరోజూ బంగారం ధరలను నిర్ణయించేది ఎవరో తెలుసా?

బంగారం ధరలు ఏరోజుకారోజు మారడం మనం గమనిస్తూనే ఉన్నాం. అదేవిధంగా బంగారం ధరలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉండడం కూడా మనం చూస్తునే ఉన్నాం. అయితే అసలు దీనికి గల కారణాలేంటి?రోజులో ఏ సమయానికి బంగారం ధరలు నిర్ణయిస్తారు? ఎవరు నిర్ణయిస్తారు?

**ధరలు నిర్ణయించేది వీళ్లే..**
బంగారం ధరను నిర్ణయించే వ్యవస్థను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను వెల్లడిస్తుంది. ఉదయం 10:30 గంటలకు ఒకసారి, మధ్యాహ్నం 3:00 గంటలకు మరోసారి బంగారం ధరలను ప్రకటిస్తుంది. దీన్ని బట్టి ప్రపంచమంతా బంగారం ధరలు అమలు అవుతుంటాయి. దేశాలు తమ టైమ్ జోన్ ప్రకారం ధరలను నిర్ణయించు కుంటాయి. భారత్ లో ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఇండియన్ కరెన్సీలో ఈ ధరలను విడుదల చేస్తుంది. అయితే లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అనేది సొంతంగా ధరలను నిర్ణయించదు. గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్, డాలర్–రూపాయి మారకం విలువ, ఇంపోర్ట్ ఫీజులు, డిమాండ్ అండ్ సప్లై వంటి అంశాలు పరిగణలోకి తీసుకుని ఈ ధరని నిర్ణయిస్తుంది. దీనికంటూ కొన్ని ప్రత్యేకమైన విధివిధానాలుంటాయి. దాన్ని బట్టే ధరలను లెక్క కడుతుంది.

**ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా..**
బంగారం ధర ప్రతి చోటా ఒకేలా ఉండదు. దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కో ధర ఉంటుంది. స్థానిక జ్యువెలర్స్ అసోసియేషన్ల రూల్స్ ప్రకారం అలాగే స్టేట్ ట్యాక్స్‌లకు అనుగుణంగా బంగారం ధరలు ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. అయితే ఈ మార్పు మరీ ఎక్కువగా ఉండదు. నగరాన్ని బట్టి కొద్ది స్థాయిలో మాత్రమే ధరల్లో మార్పులు కనిపిస్తాయి. వీటిని స్పాట్ రేట్స్ అంటారు.

# ఒక్కరోజే భారీగా తగ్గిన వెండి..



గత కొన్ని నెలలుగా వెండి ధరలు ఆకాశాన్నంటుతూ పెట్టుబడిదారులకు బోలెడంత డబ్బు తెచ్చిపెట్టాయి. కానీ అక్టోబర్ 20న ఆ మెరుపు ఒక్కసారిగా తగ్గింది. వెండికి సంబంధించిన సిల్వర్ ఈటీఎఫ్‌లు ఒక్క రోజులోనే 7శాతం వరకు భారీగా పడిపోయాయి.ఏడాదిలో 65–70శాతం రాబడిని ఇచ్చిన కొన్ని సిల్వర్ ఈటీఎఫ్‌లు ఒక్క రోజులోనే ఏకంగా 7శాతం వరకు పడిపోవడంతో ఇన్వెస్టర్లు ఊహించని షాక్ తిన్నారు. మార్కెట్లో ఏదీ శాశ్వతంగా పెరగదనే సూత్రాన్ని రుజువు చేస్తూ ఈ మెగా–పతనం జరిగింది.

**వెండి ధర ఎందుకు తగ్గింది..?**
అక్టోబర్ మధ్యలో వెండి ధర ఔన్సుకు 50డాలర్లు దాటింది. అయితే గత వారం చివరిలో అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం దీనికి బ్రేక్ వేసింది. ఉద్రిక్తతలు తగ్గినప్పుడు బంగారం, వెండి వంటి సురక్షితమైన పెట్టుబడులకు డిమాండ్ తగ్గుతుంది. అక్టోబర్ 17న అమెరికాలో వెండి ధరలు 6శాతానికి పైగా తగ్గడంతో దాని ప్రభావం అక్టోబర్ 20న భారత మార్కెట్‌లోని ఈటీఎఫ్‌లపై స్పష్టంగా కనిపించింది. అక్టోబర్ 20న దేశంలో కిలో వెండి ధర దాదాపు 7శాతం తగ్గి, రూ.1,71,275 నుండి రూ.1,60,100కి చేరుకుంది.

**సిల్వర్ ఈటీఎఫ్‌లకు తీవ్ర నష్టం**
ఈ తగ్గుదల సిల్వర్ ఈటీఎఫ్‌లలో కూడా కనిపించింది.
నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ ఒకే రోజులో 6.94శాతం పడిపోయింది.
ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సిల్వర్ ఈటీఎఫ్: 6.96శాతం తగ్గింది.
యాక్సిస్ సిల్వర్ ఈటీఎఫ్: 6.93శాతం పడిపోయింది.
ఇటీవల అధిక ధరలకు కొనుగోలు చేసిన పెట్టుబడిదారులకు ఇది గణనీయమైన నష్టాన్ని కలిగించింది.

**కొనుగోలుకు సరైన సమయమా?**
ఈ పతనంలో అత్యంత ముఖ్యమైన సానుకూల అంశం ఏమిటంటే.. ఈటీఎఫ్‌లలో ట్రేడవుతున్న అధిక ప్రీమియం లు కనుమరుగవడం. గత కొన్ని వారాలుగా, వెండికి విపరీతమైన డిమాండ్ కారణంగా ఈటీఎఫ్‌లు వాటి నిజ మైన విలువ కంటే 10–13 శాతం ఎక్కువ ధరలకు అమ్ముడయ్యేవి. అంటే పెట్టుబడిదారులు వాస్తవ ధర కంటే ఎక్కువ చెల్లించారు. ధరల పతనంతో ఈ ప్రీమియంలు అదృశ్యమయ్యాయి. డేటా ప్రకారం.. అనేక సిల్వర్ ఈటీఎ ఫ్‌లు ఇప్పుడు వాటి నిజమైన విలువ వద్ద లేదా అంతకంటే తక్కువ వద్ద ట్రేడవుతున్నాయి. ఉదాహరణకు.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సిల్వర్ ఈటీఎఫ్ యొక్క నిజమైన విలువ రూ.164.79 కాగా ట్రేడ్ ధర రూ.153.68 మాత్రమే ఉంది. ఈ పరిస్థితి మార్కెట్ సాధారణ స్థితికి వస్తోందని, డిమాండ్ తగ్గిందని సూచిస్తుంది.

# బస్తీ దావాఖానను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, అక్టోబర్21 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ బస్తీ దావాఖానను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ లు. వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరు నెలలుగా డాక్టర్ల వేతనాలు రావడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు. ఫార్మసీని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. కాలం తీరిన మందులను ఎమ్మెల్యే గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా.. సీఎం రిలీఫ్ ఫండ్




**జిన్నారం, అక్టోబర్21 (నినాదం) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఊట్ల గ్రామపంచాయతీ దాదిగూడెం గ్రామానికి చెందిన దాది సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకోవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.60,000 రూపాయల చెక్కును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా జిన్నారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,జింకల శివరాజ్,జింకల రవి, చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచే మానవత్వపు కార్యక్రమం అని పిలుపునిచ్చారు.

# సిరి సంపదలను అందించే దీపావళి

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సిరి సంపదలను అందించే దీపావళిని అడుగుగా ప్రతి ఒక్కరూ కూడా లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో పూజించి, ఆ దేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. మంగళవారం దీపావళి పండుగ సందర్భంగా వివేకానంద నగర్ లోని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లు, మీ కష్టాలను ఈ దీపావళి పండుగ తరిమేయాలని, లక్ష్మీకాంతులతో సిరి మీ ఇంటికి చేరి, వెలుగు సంపదలు మీ ఇంట కురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పినకు నిరంతరం కృషి


### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పినకు నిరంతరం కృషి చేస్తున్నామని పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలిపారు. మంగళవారం హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మురళీధర్ సొసైటీ కాలనీలో గల పలు సమస్యలపై అలాగే చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కాల నీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భం గా మురళీధర్ సొసైటీ కాలనీ వాసులు మాట్లా డుతూ కాలనీలో నిత్యం డ్రైనేజి సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిం చాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చలని కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మురళీధర్ సొసైటీ కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అవసరమున్న చోట మ్యాన్ హొల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలి పోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ సొసైటీ కాలనీ వాసులు, జీ.ఎస్ మూర్తి, శంకర్, దయాకర్ రెడ్డి, వరలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరికె చెరువు కబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని భూదేవి హిల్స్‌లో ఉన్న పరికె చెరువు కబ్జాలకు గురవుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి భూదేవి హిల్స్‌ను సంద ర్శించి, పరికి చెరువును కబ్జా చేసే వ్యక్తులపై తక్షణ మే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథను కోరారు. చెరువు చుట్టూ కంచ వేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, లక్ష్మ రెడ్డి, గోరె భాయ్, నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ చంద్రయ్య , బేకు శ్రీనివాస్, పండరి, సోమన్నా శ్రీధర్ రెడ్డి, ఎం.డి. జాకిర్, సంతోష్, ఎం.డి. లాయక్, పెరిక శివ, భరత్ గౌడ్, వేణు గౌడ్, పిల్లి ఆంజనేయులు, మహిళా నాయకులు కౌసల్య, అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల సందర్భంగా కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**
**శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** ప్రజా నాయకుడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్, కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలు కొంపల్లి లోని దండమూడి ఎంట్లేవు ఎమ్మెల్యే నివాసంలో కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు సన్నిహితులు పార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే వివేకానందుకు శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీస్సులు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, నవీన్ రావ్ తో పాటు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ లక్ష్మారెడ్డి తదితర నేతలు హాజరై ఎమ్మెల్యే కేపీ వివేకానందుకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం



**అల్వాల్, అక్టోబర్ 21 (నినాదం):** పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రక్తదాన శిబిరం క్యాంపు వెంకటేశ్వర కళ్యాణమండపం లో నిర్వహించారు. యువతీ యువకులు పోలీసులు ఉత్సాహంగా పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమనకు అల్వాల్ సిఐ ప్రశాంత్ ,డి ఐ తిమ్మప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్యాంపులో పాల్గొన్న వారికి మెమొంటోస్ ప్రధానము చేశారు .ఈ కార్యక్రమంలో నేషనల్ చీఫ్ మాలిక్, మహియా రాజ్ యాదవ్, డాక్టర్ రామ సుబ్బారెడ్డి, జ్యోతి యాదవ్ మనీషా, నీతా గ్లోరీ, సునీత ,లావణ్య ,శీల, వీనస్ మేరీ తదితరులు పాల్గొన్నారు

## వాడవాడలో ఘనంగా దీపావళి వేడుకలు



**అల్వాల్, అక్టోబర్ 21 (నినాదం) :** దీపావళి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారు. అల్వాల్ కార్పొరేటర్ చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి ఒక ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం దీపావళి వెలుగులతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు

# పండుగలు ఐక్యమత్యానికి ప్రతీకలు

**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**జవహర్ నగర్, అక్టోబర్ 21 (నినాదం):** పండుగలు ఐక్యమత్యానికి ప్రతీకలని అవి మానవుల్లో సోదర భావాన్ని పెంపొందిస్తాయని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. దీపావళి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాషవోని కొండల ముదిరాజ్ తదితరులు దీపావళి పండుగ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డినీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు .ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పండుగలు సర్వమత సామరస్యాన్ని తెలుపుతాయని ఈ దీపావళి పండుగ కోటి దివ్వలతో తెలంగాణ ప్రాంతాన్ని తేజోమయం చేసిందని తెలిపారు. చెడుపై విజయానికి మంచితనమే ప్రతీక అని, ఈ దీపావళి పండుగ ప్రజల్లో సత్ప్రవర్తన మంచి అలవాట్లు అలవడేలా చేసిందని ప్రతి ఒక్కరూ సమాజంలో గౌరవంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల ముదిరాజ్ మల్లారెడ్డికి శాలువా కప్పి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలూరి రాజశేఖర్, రెడ్డిశెట్టి మహేష్ గుప్త, మహేందర్, సిద్దులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమర పోలీస్ త్యాగాలు వెలకట్టలేనివి

**సంస్మరణ దినోత్సవంలో రాచకొండ సిపి సుదీర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్21,(నినాదం):** పోలీసు అరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సిపి సుధీర్ బాబు అంబర్ పేట కార్ హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్రవాదుల చేతులలో అమరవీరులైన 16 పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను తెలుసుకొని మేము ఉన్నామని బరోసా ఇచ్చినారు.

**రక్తదాన శిబిరం ఏర్పాటు**

అంబర్పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజ, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుని గుట్ట గుట్కాయ స్వాహా

**శివాలయాన్ని కాపాడాలని భక్తుల నిరసన**





**వికారాబాద్, అక్టోబర్ 21(నినాదం):** జిల్లా పరిధిలోని వికారాబాద్ మండలం పీరంపల్లి పులుసుమామిడి రెవెన్యూ పరిధిలో ఎత్తయిన కొండ ఉంది. ఈ కొండపై కొన్ని ఏళ్ళ క్రితం ఆది దంపతులు శివ పార్వాతులు కొలువుదీరారు. దీంతో ఈ గుట్ట పేరు పార్వతి పరమేశ్వరుని గుట్టగా ఖ్యాతి గాంచింది. స్వామివారు వెలసిన విషయం తెలిసినప్పటి నుండి ఇక్కడ దూపదీప నైవేద్యం, నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరిసర గ్రామాల భక్తులు పూజలు చేస్తూ ఆరాధిస్తున్నారు. మహిమ గల దేవునిగా కొలుస్తున్నారు. ఈ నేపథ్యంలో నాటి పూజారి గిరిపతి ఆధ్వర్యంలో చందాలు వసూలు చేసి శివపార్వాతులకు కోవెల నిర్మాణం చేశారు. ప్రతి పార్వదినానికి భక్తులు ఇష్టంగా ఈ ఆలయానికి చేరుకుని పూజలు చేస్తారు. ప్రతి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. అయితే ఆహ్లాద కరమైన ఎత్తయినా ఈ కొండపై మైనింగ్ భూతం కన్నేసింది. గుట్ట ఆనవాళ్ళు లేకుండా చేయాలని చూస్తున్నారు. అధికారులు పార్వతి పరమేశ్వరుల ఆలయం ఉందని ఈ గుట్టపేరే పార్వతి పరమేశ్వరుల గుట్టని మరిచి మైనింగ్ అనుమతులు ఇచ్చారని భక్తులు మండిపడుతున్నారు. దీంతో గతంలో మైనింగ్ తవ్వకాలను అడ్డుకున్నారు. జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో తాత్కాలికంగా తవ్వకాలు నిలిపివేశారు. ఇటీవల తవ్వకాలు జరుపుతున్నారని తెలుసుకొని సోమవారం భక్తులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. శివపార్వతులు గుట్ట నైసర్గీక స్వరూపాన్ని మార్చొకూడదని ఆహ్లా దకరమైన ఆలయ పరిసరాలను పాడు చేయకూడదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. మైనింగ్ తవ్వకాల కు సంబంధించిన అనుమతులు రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున భక్తుల ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. భక్తుల ఆగ్రహానికి గురికావద్దని మైనింగ్ తవ్వకాలు నిలిపి వేయించాలని వారు డిమాండ్ చేశారు. తరతరాలనుండి కొలువైన శివపార్వతుల ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి స్థలం అవసరమని గుట్ట స్వరూపం ఎక్కడిది అక్కడ అలాగే ఉండాలని కోరారు.

## తుల్జామాతకు దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం అక్టోబర్ 21 ( నినాదం) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని తుల్జామాత ఆలయం చౌహాన్ వారి కుటుంబ సభ్యులతో దీపావళి పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్నేహితులు సభ్యుల మధ్య ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు సోమవారం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా చైర్మన్ తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చు కోవాలని దైవ మార్గంలోని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. స్వామివారి, అమ్మవారి ఆశీర్వాదంతో ప్రపంచ దేశాల, తెలంగాణ రాష్ట్ర మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని భక్తులను చైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పరుచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# భాగ్యరధి డిగ్రీ కళాశాల విద్యార్థుల సామాజిక సేవ స్ఫూర్తిదాయకం

### జీడిమెట్ల సీఐ మల్లేశం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 18న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో చింతల్ భాగ్య రధి డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమా జానికి తమ సేవను అందించారని జీడిమెట్ల సీఐ మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఈ సేవాతత్పరతను అభినందించేందుకు జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశం మంగళవారం భాగ్యవతి డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులు, రోగుల ప్రాణాలను రక్షించబడతాయని పేర్కొన్నారు. ప్రతి యువకుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయడం ద్వారా సమాజానికి ఎంతగానో దోహదపడడంతో పాటు ఆ వ్యక్తి శరీరంలో కొత్త రక్తము ఏర్పడి ఆరోగ్యంగా జీవిస్తారని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల యూత్ తప్పుదారిలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తాను అనుభవించిన కొన్ని క్రిమినల్ కేసుల ఉదాహరణలను ప్రస్తావిస్తూ, చిన్న తప్పులు జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు. యువతలో ఆలోచన విధానం మారాలి, జీవితంలో స్పష్టమైన భవిష్యత్ ప్రణాళికతో ప్రణాళికాబద్ధంగా ఉన్నత శిఖరాలను చేరుకొనుటకు నిరంతర కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తెచ్చే విధంగా దేశ భవిష్యత్తును కాపాడే అత్యుత్తమ లక్షణాలు కలిగిన యువతగా ఎదగాలని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యరధి డిగ్రీ కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలు,పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి అందరి జీవితాలలో కొత్త వెలుగు నింపుకొని ముందుకు సాగాలని మనసారా కోరుకున్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన మాజీ ఎంపిటిసి తోట లక్ష్మణ్

### గుంతల రోడ్డుతో ప్రయాణికులకు అవస్థలు

### తోట లక్ష్మణ్ సేవలు అభినందనీయం



**జమ్మికుంట, అక్టోబర్ 20 (నినాదం) :** జమ్మికుంట వావిలాల ప్రధాన రహ దారిలో చిన్నకొమటిపల్లి నుండి నాగం పేట గ్రామాల మధ్య ఉన్న రహదారి పై గుంతలు ఉండడంతో ప్రయాణి కులు రాకపోకలు సాగించడా నికి ఇబ్బంది పడుతున్నారని ఈ విషయం తెలుసుకున్న గంగ్ర పల్లె మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట లక్ష్మణ్ తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేయించారు. జమ్మికుంట నుండి వావిలాల గుంపుల కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లాలకు వెళ్లే ప్రధాన రహదారి నీ అనుకొని ఉన్న చిన్న కోమటిపల్లి నాగంపేట గ్రామాల మధ్య రహదారి పూర్తిగా ధ్వంసమై వాహనదారులు రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతుండడంతో ఈ విషయాన్ని కాంట్రాక్టర్ మాజీ ప్రజాప్రతినిధి తోట లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లాక వెంటనే స్పందించిన లక్ష్మణ్ జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న గుంతలను మొరం తో నింపి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు లక్ష్మణ్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ, రోడ్డు గుంతల మయం కావడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికుల అవస్థను చూసి జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న గుంతల లో మొరం నింపడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డుపై శాశ్వత నిర్మాణం చేపట్టి ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శాయంపేట మాజీ సర్పంచ్ దేవేందర్ రావు నాగపేట మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి పైడిపల్లి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులతో కళకళలాడిన జమ్మికుంట చౌరస్తా

### -దీపావళి పండుగ సామాగ్రి కొనుగోలు చేసిన ప్రజలు



**జమ్మికుంట, అక్టోబర్ 20 (నినాదం):** దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద వివిధ రకాల వస్తువులు పూలు అమ్మకానికి తీసుకొని రావడంతో ఆ ప్రాంగణమంతా కళకళలాడింది. దీపావళి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు కుటుంబాలలో కేదారేశ్వర నోమును నోచుకోవడం అనాదిగా వస్తున్నటువంటి ఆచారం. కేదారేశ్వర నోము కు సంబంధించిన వస్తువులను అమ్మకానికి తీసుకొని రావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడానికి ప్రజలు గాంధీ చౌరస్తాకు రావడంతో ఆ ప్రాంగణమంతా కలకలలాడింది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఎక్కువగా గిరాకీలు లేవని ఎక్కువగా ప్రజలు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవడం వలన స్థానికంగా ఉన్న వ్యాపారం తగ్గుముఖం పడుతుందని వారు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ప్రజలు మాత్రం గతంలో ఉన్న ధరల కంటే ఈసారి అత్యధికంగా ధరలు ఉన్నాయని పేర్కొన్నారు. గాంధీ చౌరస్తా చెట్టు బంతిపూలు మట్టి చిప్పలు తో పాటు పసుపు కుం కుమ కేదారేశ్వర స్వామి నోముకు సంబంధించిన దం డలు తదితర వస్తు వులు వ్యాపారులు ఉదయం నుండి అమ్మకాలు మొదలు పెట్టడంతో ప్రజలు సామాగ్రి కొనుగోలు చేసి తీసుకువెళ్లారు.



# రాజన్న ఆలయంలో శృంగేరి పీఠాధిపతి పూజలు

### రాజ రాజేశ్వరుడికి అభిషేక పూజలు

### కోడె మొక్కులు చెల్లింపు

### ఆలయ విస్తరణ పనుల పరిశీలన





**వేములవాడ, అక్టోబర్ 20 (నినాదం) :** ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలోకి పూర్ణకుంభంతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. రాజ రాజేశ్వర స్వామికి పీఠాధిపతి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి రాజ రాజేశ్వరీదేవికి పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని శ్రీ వీరభద్రేశ్వర, శ్రీ విఠలేశ్వర, శ్రీ నరసింహస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత ఆంజనేయ స్వామివారికి మహాస్వామి పూజలు చేశారు. అద్దాల మండపంలో ఆలయ అర్చకులు స్వామివారి పాదుక పూజ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు, భక్తులకు ఆశీర్వచనం గావించి, రాజన్నకు ప్రీతి పాత్రమైన కోడె మొక్కును చెల్లించారు. అనంతరం ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం భీ మే శ్వ రా ల యం సమీపంలోని శంకర మఠం ఆవరణలో హోమం నిర్వహించి, కలశ స్థాపన పూజలు గావించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ లో భక్తులకు ఆశీర్వచనం గావించారు. ధర్మ విజయ యాత్రలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### దీపావళి వేళ ప్రతి ఇంటా

## సుఖ సంతోషాలు వెల్లివిరియాలి



**కరీంనగర్, అక్టోబర్ 20(నినాదం):** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగ దీపావళినీ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలందరికీ సోమవారం రాజేందర్ రావు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు. దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, పర్యావరణ హితంగా చిన్నా పెద్దలందరూ పండుగను సంతోషంగా జరుపు కోవాలని అభిలషించారు. దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా నని పేర్కొన్నారు. ఈ దీపావళి పండుగ వెలుగులు మన రాష్ట్రానికి మరింత వెలుగులు తెచ్చేలా, తెలం గాణ రాష్ట్రం దేశంలోనే ప్రగతి పథంలో ఒక మోడల్ గా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పేద ప్రజలంతా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఈ పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రభుత్వ నిబంధన పాటిస్తూ టపాసులు కాల్చాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. ప్రజలందరిపై లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఇంట సౌభాగ్యం, సంపదలు వెల్లువిరియాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు.

## రాజన్నా... నీ దయ మాపై లేదా..?

### రాజన్న భక్తులకు ఇక్కట్లు

### దర్శనానికి గంటల తరబడి ఎదురుచూపులు

### ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు



**వేములవాడ, అక్టోబర్ 20(నినాదం) :** పేదల దేవుడిగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో రాజన్న దర్శనానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తలెత్తింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు గంటల తరబడి ఆలయం ఆవరణలోనే ఎదురుచూడాల్సి వచ్చిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి వారు సోమవారం రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయంలో భక్తుల దర్శనాలు నిలిపివేశారు. సాధారణంగా సోమవారం నాడు రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ సర్వ సాధారణం. ఆలయ అభివృద్ధి నేపథ్యంలో ఎపుడు ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తారో అని భక్తులు రాజన్న దర్శనానికి క్యూ కట్టారు. రాష్ట్ర నలుమూలల నుండే కాక పక్క రాష్ట్రాల నుండి సైతం భక్తుల రాకతో ఆలయ ఆవరణంలో ఎటు చూసిన భక్తుల రద్దీ కనిపించింది. ఇదే సమయంలో పీఠాధిపతి రాకతో ఆలయ అధికారులు హుటాహుటిన రాజన్న దర్శనానికి భక్తులను నిలిపివేశారు. దీంతో భక్తులు గంటల తరబడి ఆరుబయటే పడిగాపులు కాశారు. చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు, వికలాంగులు ఆరుబయటే ఎదురుచూడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి చేపట్టడం సంతోషకరమైన విషయమే అయితే ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి తాము రాజన్న దర్శనానికి వస్తే చివరికి ఆలయ ఆవరణలో చెట్టు దగ్గరే కొబ్బరికాయ కొట్టి వెళ్లే పరిస్థితి తలెత్తిందని, అధికారులు ముందస్తు సమాచారం ఇస్తే బాగుంటుందని, ఇంత మంది భక్తులు ఇబ్బంది పడాల్సి వచ్చే పరిస్థితి తలెత్తి కాదని పలువురు భక్తులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కన్నుల పండువగా లక్ష్మీ కుబేర హోమం, దీపావళి పూజ



**కరీంనగర్, అక్టోబర్ 21(నినాదం):** దీపావళి పర్వదినం సందర్భంగా కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో దీపావళి పండగ పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన త్రయోదశి సందర్భంగా అమ్మవార్లకు నాణాలతో పూజ, పుష్పాభిషేకం, అమ్మవార్లకు మహాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం నిర్వహించారు. నరక చతుర్దశి , దీపావళి సందర్భంగా అమ్మవార్లకు మహాహారతి, లక్ష్మి కుబేర హోమం, పూర్ణాహుతి చేపట్టారు. ఆయా వేడుకలను తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయంలో సందడి వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు అలంకరించిన కరెన్సీ నోట్లు, గాజులు, కుంకుమ మరియు అమ్మవారి ఫోటో దీపావళి - లక్ష్మి కుబేర హోమం సందర్భంగా పూర్తిస్థాయిలో ఆలయ నిర్వాహకులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు. దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఐశ్వర్యం తమకు లభిస్తుందనే అత్యంత విశ్వాసం.

## కుటుంబ సమేతంగా దీపావళి వేడుకలు జరుపుకున్న మాజీ మేయర్

### -కరీంనగర్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 20(నినాదం):** కరీంనగర్ లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. నగర మాజీ మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు దీపావళి పర్వ దిన వేడుకలు కుటుంబ సమే తంగా వైభవంగా నిర్వహించారు. నగరంలోని భగత్ నగర్ తన నివాసంతో మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులతో వారి కుమారుడు ప్రద్యుమ్ రావు దీపావళి టపాసులు, క్రాకర్స్ కాల్చుతూ... సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు మాట్లాడుతూ,ఈ దీపావళి పర్వదినం నగర వాసుల అందరి జీవితాల్లో చీకట్లను తొలగించి వెలుగులు తేవాలన్నారు. ప్రజలందరికి లక్ష్మీదేవి కటాక్షం సిద్ధించి అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. నగర ప్రజలకు మాజీ మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు.

# డ్రైనేజీ లేక 8వ వార్డు ప్రజల ఇక్కట్లు

### కమిషనర్ స్పందించి డ్రైనేజీ నిర్మించండి

### ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాం ఎవరూ స్పందిస్తలేరు

### మీడియాతో కాలనీవాసులు

**జమ్మికుంట, అక్టోబర్ 20 (నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా జమ్మికుంట మున్సిపాలిటీకి పన్నుల వసూళ్లలో మొదటి స్థానం నిలిచి రాష్ట్ర అధికారుల నుండి జమ్మికుంట మున్సిపల్ అధికారులు ప్రశంస పత్రం తో పాటు రివార్డులు కూడా అందుకున్నారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్ అయాజ్ ఎప్పటికప్పుడు సమస్యలపై స్పందిస్తూ ప్రజా సమస్యల పై పరిష్కారం చూపుతూ మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కానీ ఏ గ్రహణం పట్టిందో తెలియదు 8వ వార్డు ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన స్పందిం చడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నుండి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ దిగువ ప్రాంతాల్లోని ఇండ్లలోకి నీరు చేరడంతో తరచు గొడవలు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను నిర్మిం చాలని వారు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తేనే మాకు ఇబ్బందులు ఉండవని అప్పటివరకు ఇదే పరిస్థితి ఉంటుందని రోడ్డుపై నడవాలంటే వాసన భరించలేక పోతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పాలకవర్గం లేక కేవలం అధికారులు మాత్రమే సమస్యలపై స్పందించాల్సి వస్తుందని ఇప్పటికైనా 8వ వార్డు ప్రజల సమస్యపై అధికార పార్టీ నేతలు కానీ అధికారులు కానీ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.



నడిరోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుందని

# పోలీసుల త్యాగం మరువలేనిది

### ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 47 మంది అధికారులకు నివాళులు

### కలెక్టర్ పమేలా సత్పతి, పోలీసు కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్, అక్టోబర్ 20(నినాదం):** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారంనాడు ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ మాట్లాడుతూ, పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు. పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగు తున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు. దేశవ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని కమీషనర్ పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన పోలీస్ కమీషనర్, వారి సేవలను కొనియాడి, వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు లతో పాటు కమీషనరేటులోని పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 21(నినాదం):** పోలీస్ యొక్క సేవలు చాలా విశిష్టమైనవని వారి ద్వారానే సమాజంలో అన్ని వేళల్లో మతసామరస్యాన్ని సంరక్షిస్తూ శాంతిభద్రతలను నెలకొల్పుతూ, సమాజ అభివృద్ధికి అన్ని వేళల్లో చేయూతనిస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ప్రాంగణంలో గల పోలీసుల అమరవీణ స్తూపం వద్ద ఘనంగా పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకు న్నారు. పోలీసుల వలన సమాజంలో అభివృద్ధి జరుగుతున్నదని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవితాన్ని గడపగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. కార్యాలయాల రక్షణ, పర్యవేక్షణ, చట్టాన్ని అమలు చేయడం, శాంతిభద్రతలను సంరక్షించడం తదితర పను లన్నీ పోలీస్ శాఖ వారు చాలా గొప్పగా ఆదర్శనీయంగా నిర్వహి స్తూ సమాజానికి మార్గదర్శకులుగా ఉంటున్నారని కొనియాడారు. ప్రజలను ఆస్తులను రక్షించడంలో పోలీసులు ప్రధాన పాత్ర పో షించడమే కాకుండా నేరాలను నియంత్రించడం వాటిని దర్యాప్తు చేయించడం విపత్తు సమయాలలో ప్రజలకు సాయం చేయడం, ట్రాఫిక్ సేవలను నిర్వర్తించడం, చట్టాన్ని అమలుపరచడమే కాకుండా శాంతిభద్రతల పట్ల ప్రత్యేక సమయానికి కేటాయిస్తూ సమాజా భివృద్ధికి అన్ని వేళల్లో అన్ని కోణాలలో సహాయపడుతున్న పోలీసువారికి ఒక సేవలో చాలా విశిష్టమైన చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలీస్ యొక్క సేవలు చాలా ఉత్సాహపరుస్తాయని కొనియాడుతూ ప్రభుత్వం సైతం అమరులైన పోలీసు కుటుంబాలకు అన్ని రకాలుగా చేయూతనివ్వడం చాలా స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వారి వెంట ఉన్నారు.

## ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ నాయకులు



**జమ్మికుంట, అక్టోబర్ 21 (నినాదం) :** జమ్మికుంట ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పద్మావతిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ధర్మసమాజ్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జమ్మికుంట ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన పద్మావతి నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ పక్షాన వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రెండో విడత దళిత బంధు నిధుల విషయంపై వారితో చర్చించడం జరిగిందని అర్హులైన వారికి రెండో విడత దళిత బంధు నిధులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడుగుల సందీప్ సాగర్ శాంతన్ పాల్గొన్నారు.

### జ్యోతిరావు పూలే విగ్రహం

## ధ్వంసం చేయడం అత్యంత ఘోరమైన చర్య

### దుండగులపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి?

### బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్



**జమ్మికుంట, అక్టోబర్ 21 (నినాదం):** ఉర్సు దర్గా ప్రాంతంలో సామాజిక సంస్కరణ కారుడు మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. జ్యోతిబావు పూలే వంటి మహాను భావులు సమాజంలో అణగారిన వర్గాలకు విద్య, సమానత్వం, హక్కుల కోసం జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం సామాజిక విలువలపై దాడి చేసినట్టేనని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీస్ అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకుని దోషులను అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. లేకపోతేజిల్లావ్యాప్తంగా బీసీ అజాది ఫెడరేషన్ బహుళ స్థాయిలో ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

## 'జాగృతి జనం బాట' విజయవంతం చేయాలి



**కరీంనగర్, అక్టోబర్ 21(నినాదం):** కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్ర మాన్ని విజయవంతం చేయా లని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్ జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షు లు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవితమ్మ చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం కవిత కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో, వ్యాపార వర్గాలతో, కుల సంఘాల నాయకులతో, ఉద్యోగాలు, నిరుద్యోగులతో సమావేశమై వారి సలహాలు, సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు. కవిత కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహోదపడుతుందని అన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేసినారు. సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి, ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి, స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఏ రజీ, జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, పొద్దిల్ల సదనందం, తోగోటి తిరుపతి, సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ, హుస్సేన్, గాలిపెల్లి రత్నాకర్, పూసల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీల పేరుతో మోసం చేసిన తొమ్మిది మంది అరెస్టు

### ఐదు కార్లు, 9 సెల్ ఫోన్ లను స్వాధీనం
### ఎస్పీ శరత్చంద్ర పవర్




**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 21( నినాదం) :** నల్లగొండ జి ల్లా దేవరకొండ ప్రాంతంలో అధి కవడ్డీ పేరుతో మోసం చేసిన నిందితు ల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ చరణ్ చంద్ర పవర్ తెలిపారు. సోమ వారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియావివరాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.పలుగు తండా వద్దిపట్ల గ్రామానికి చెందిన రామవత్ మధు నాయ క్ పదివ తరగతి పుట్టంగండి మోడల్ స్కూల్ లో కరోనా సమ యం లో చదువులు అబ్బక ఇంటర్మీ డియట్ లో చదువు ఆపేశాడు. ఆ తరుణంలో ఫెర్టిలైజర్ షాప్ లో డి స్ట్రిబ్యూటర్ గా వ్యవసాయానికి సం బందించిన కొత్త కొత్త మందులను నల్లగొండ జిల్లా వివిధ మం డలాల కు మార్కెటింగ్ గురించి తిరిగేవా డు. ఆ క్రమంలో చాలా మంది వ్యక్తు లు పరిచయం కావడంతో ఇతని స్వంత గ్రామములో అన్న వరస అ యినటువంటి బాలాజి నాయక్ ఆ ధిక వడ్డీలు ఇ స్తుండేవాడు.మొదటిలో అతని దగ్గర ఏజెంట్ గా పని చేసి తరువాత నేనే కంపె నీ పెట్టి డ బ్బులు ఎందుకు వసూలు చేయ కూడదని, మధు అతని బావలు భరత్, బాబు, రమేశ్ లు నిశ్చయిం చుకొన్నారు. ఎలాగైనా మనమం దరం ఆర్థికంగా వెనకబడి ఉన్నా%శ% కాబట్టి మనం ఆర్థికం గా స్థిరపడలం టే నీవు కూడా బాలాజి కంటే ఆదిక వడ్డీ ఇస్తానని చెప్పి మా కంపెనీల లో పెట్టుబడులు పెట్టండి మీ డబ్బు లను రెట్టిం పు చేస్తానని నెల నెల ఆ దిక మొత్తంలో వడ్డీలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అమాయక ప్రజల దగ్గర డబ్బులు వసూలు చే సి ఇక్కడి నుంచి పారిపోదామని చెప్పి ప్రణాళికలు రచించారు.ఆ మేరకు తదనుగుణంగా పథకం ప్రకారం మధు గోకులంనంద ఇన్ఫ్రా అనే కంపెనీ, జహీరాబాద్ వద్ద వెం చర్లు వున్నాయని అదే విదంగా హైదరాబాద్ లో పబ్బులు, స్పా సెంట ర్లు, కర్నూల్ దగ్గర సిమెంట్ ఫ్యాక్టరీ ఉందని డాకుమెంట్స్ ప్రజలకు చూపించి, బాలాజి కంటే అధికంగా నెల కు 15-18 రూపాయలు వడ్డీ ఇస్తామని ఆకర్షి తమైన మాటలు చెప్పి డబ్బులు వసూలు చేయడం మొదలుపె ట్టి నాడు, దానికిగాను కొంద మంది ఏజెంట్లను నియమించుకు ని, ఇ లా వచ్చిన డబ్బులతో అతని బావల ఆదేశాల మేరకు ఆస్తులను కొనడం ప్రారంబించారు.అట్టి డబ్బులతో 2025 జనవరి నెలలో హైదరాబాదులో గోకులనం దన ( జి ఎన్ ) ఇన్ఫ్రా ఐడియా ప్రైవేట్ కంపెనీ అని ఒక రియల్ ఎస్టే ట్ ఆఫీసు ప్రారంభించారు. నా యొక్క జీవన విధానంలో ప్రజలకు నమ్మకం కలిగే వి ధంగా జీవన శైలిని మార్చుకొని లగ్జరీ లైఫ్లో భా గంగా ఫార్చునర్ కారు కొని,అదేవిధంగా ఊర్లో జనాలకి నమ్మకం కలిగించడానికి పెద్ద ఇల్లు ని ర్మించడము ప్రారంబించాడు, ఆ స మ యంలో ఊరి ప్రజలు ఇతని పే రును జనాలలోనికి నమ్మేవి దంగా తీసుకువెళ్లినారు. వీరిని చూసి మ రి కొంత మంది ఏజెంట్లను పలు గు తండా మరియు చుట్టూ ప్రక్కల గిరిజన తాండ లు,గ్రామాల నుండి ఏ ర్పాటు చేసుకొని అదిక వడ్డీ ఇస్తానని ఆశ పెట్టి వీరి వద్ద డబ్బులు తీ సుకొని వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి నెలకు 10 రూపాయల వడ్డీ చెల్లించేవాడు.ఇట్టి డబ్బులతో తన బందువులు , స్నేహితుల పేర్లతో వ్యవసాయ భూ ములు,ఇండ్లు కరిదైన కార్లు,బైక్ లు కొని జల్సాలు చేసేవాడు. ఇంకా అదిక డబ్బులు వసూలు చేసే ఉద్దే శంతో నెలకు 10 రూపా యల వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి కోట్ల లో డబ్బులు వసూ లు చేసి వడ్డీ మాత్రమే ఇచ్చి బాదితుల వద్ద ఉ న్న ప్రామిసరీ నోటు వెనుకల వడ్డీ ఇచ్చినట్లు వ్రాసి పాత ప్రామిసరీ నో టు తీసుకొని కొత్త ప్రామిసరీ నోటు అదే అసలు అమౌంట్ కి వ్రాసి ఇచ్చేవాడు.ఇలా వచ్చిన కోట్ల డబ్బులతో పబ్ అండ్ బార్ మరియు స్పా సెంట ర్ కోసం సుమారు 2.5 కోట్లు,ఆన్ లైన్ ద్వార బయటి రాష్ట్రాలలో ఐపీల్ బె ట్టింగ్ ద్వార 40 లక్షలు, స్టాక్ మా ర్కెట్ లో ఇంట్రా డే ట్రేడింగ్ చేసి 60 లక్షలు పెట్టిబడిపెట్టి నష్టపోయా దుగత కొన్ని నెలలుగా బాదితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేక పోయే సరికి బాదితులు మధు పై వత్తిడి చేయడం ప్రారంబించారు. ఇ న్ని డబ్బులు ఇవ్వలేక మధు బాది తుల నుండి తప్పిచ్చుకొని పారి పో యాడు.ఇట్టి విషయం పైనా అక్టో బర్ మొదటి వారంలో బాదితుల పిర్యాదు మేరకు తెలంగాణ డిపా సిటర్ ఆక్ట్ మరియు చీటింగ్ కేసులు న మోదు చేసి నిందితుల్ని అరెస్ట్ చేసి,రిమాండుకి తరలించడం జ రిగింది. సదరు కేసులు అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరు గుతుంది. నేరస్తులని పోలీస్ కస్టడీ కి తీసుకొని తదుపరి విచారణ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.వారి పేరు పై . బందు వుల పేరు పై ఉన్న విలువైన ఆ స్తికి సంబందించిన పత్రాలతో పాటు 5 కార్లు, 9 సెల్ ఫోన్లు, ఆదే విందంగా బాలాజి నాయక్ కేస్ లో ఏజెంట్లు అయినటువంటి అత ని అన్న రవీం దర్ తండ్రి జవాహర్ లాల్, గణేశ్, రామ ప్రసాద్, స ట్టు నరేశ్ లను అరె స్టు చేసి వారి వద్దనుండి థార్ వాహనం, ఎంజీ కార్, అల్టో కారు, ఆస్తుల కు సంబందించిన విలువైన పత్రాలు ఫోన్ల ను మరియు గోబ్బర్ కంపెనీ కి చెందిన కాష్ కౌంటింగ్ మిషన్ స్వాధీనపరుచుకున్నామన్నారు.

# పోలీస్ అమరుల త్యాగాలు స్మరించుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీసు అమరవీరులు దేశానికి చేసిన సేవ అనితర సాధ్యమని, వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా కొనసాగు తోందన్నారు. ప్రతి రోజు వారి సేవలను స్మరించుకుంటూ మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ దేశానికి సేవ చేస్తూ ప్రాణ త్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకునే రోజు ఇది అని. వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిదన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబాలతో పాటు నిలుస్తుందని అన్నారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే, ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ స్వయంగా రక్తదానం చేయడం ద్వారా ఇతరులను ప్రేరేపించారు. అంతకు ముందు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ గౌరవంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, సీఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపిఓ సిబ్బంది, పోలీస్ సంఘం అధికార ప్రతినిధి యాదిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణ, ప్రజారక్షణే ధ్యేయంగా పోలీసుల నిత్య పోరాటం

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 21(నినాదం):** శాంతి భద్రతా పరిరక్షణ, ప్రజారక్షణ దేయంగా పోలీసులు నిత్య పోరాటం చేస్తారని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. మంగళవారం పట్నంలోని పోలీసుల అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అమరవీరుల కుటుంబ సభ్యులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం అమరవీరుల కుటుంబాలకు పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పోలీస్ శాఖ దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజా రక్షణకు విది నిర్వహణలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.ప్రాణ త్యాగాలతో పాటు ఎటువంటి సెలవలు లేకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు.ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనీ,ఇప్పటి వరకు



పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నాలుగు ఖాళీలను గుర్తించడం జరిగిందని తెలిపారు.పోలీస్ అమరవీరుల స్మృతి ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటామని తెలిపారు. జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతి సంవత్స రం శాంతి భద్రతల పరిరక్షణకు విది నిర్వహణలో ఎంతో మంది అమారులవుతున్నారనీ, వారి త్యాగాలను గుర్తు చేసు కుంటూ అక్టోబర్ 21 అమరవీరుల స్మారక దినోత్సవంగా జరుపుకుంటు న్నామని తెలిపారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు అమరులైనారనీ, వారిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు ఉన్నారని తెలిపారు.ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయ కుండా విధి నిర్వాహణలో వారి ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని అన్నారు. వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విది నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21 (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్,మెగా రక్తదాన శిబిరాలు,షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు.

## డిఎస్పీగా ఎంపికైన సుదీప్ రెడ్డికి మాజీ మంత్రి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 20 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు సబిరెడ్డి సుదీప్ రెడ్డి ఇటీవల జరిగిన గ్రూప్-1 పరీక్షలో డిఎస్పీ గా సెలెక్ట్ అయ్యారు.ఈ విషయం తెలిసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి సుదీప్ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కోరారు. సుదీప్ తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, రవిప్రకాష్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశం గిరి, బాగ్యరాజ్, నందిమల్ల సుబ్బు, అలీమ్ తదితరులు ఉన్నారు


### రావులకు శుభాకాంక్షలు తెలిపిన జహంగీర్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 20 (నినాదం) :** దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ లోనీ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డిని సోమవారం బీఆర్ఎస్ నేత, మాజీ వక్ఫ్ ఆస్తుల రక్షణ, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో సన్మానించి పూల బోకే అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని, అందరి జీవితాలలో వెలుగులు ఈ దీపావళి నింపాలని రావుల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అమరేందర్ పాల్గొన్నారు

### రహదారుల పునరుద్ధరణకు రూ.69 కోట్లు మంజూరు
### -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 20 (నినాదం)** హెచ్ ఏ ఎం ప్రాజెక్టు ఫేస్ -1 నుంచి పంచాయతీరాజ్ రహదారుల పునరుద్ధరణకు రూ.69 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చెప్పారు. ఈ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, వెంటనే రహదారుల పునరుద్ధ రణ పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చెప్పారు.వనపర్తి నియోజకవర్గంలోని ఖిల్లా ఘణపురం నుంచి మహమ్మద్ హుస్సేన్ పల్లి వెళ్లే రహదారి, అప్పారెడ్డిపల్లి నుంచి మల్కుమియన్ పల్లి రహదారి, సల్కెలాపురం నుంచి గౌరారం శివారు వరకు రహదారి, అల్లమాయపల్లి నుంచి మల్కుమియన్పల్లి రహదారి, పిడబ్ల్యుడి రోడ్డు నుంచి అప్పారెడ్డిపల్లి రహదారి, పిడబ్ల్యుడి రోడ్డు నుంచి జడ్పీ రోడ్డు వయా పొల్కెపహాడ్ వెళ్లే రహదారి, పిడబ్ల్యుడి రోడ్డు నుంచి లక్ష్మితాండా వయా జాంప్లాతండ వెళ్లే రహదారి, గోపాల్ పేట నుంచి బుద్ధారం పిడబ్ల్యుడి రోడ్డు వయా చెన్నూరు రహదారి, పిడబ్ల్యుడి రోడ్డు నుంచి లక్ష్మీ తాండ రహదారి, ఎన్ హెచ్ 44 నుంచి అయ్యవారిపల్లి వయా జనంపల్లి రహదారి, రాంపురం నుంచి రామమ్మ పేట రహదారి, ఎన్ హెచ్ నుంచి చిలకటోన్ పల్లి రహదారి, ఎన్ హెచ్ నుంచి సోలిపురం వరకు వయా వెల్టూరు, గట్ల కానాపురం రహదారి, గౌరయ్యకుంట తండా నుంచి చిట్యాలతాండ వరకు రహదారి, నాగరాల రెండవ సెంటర్ నుంచి మూడో సెంటర్ వరకు రహదారి, పంచాయతీరాజ్ రోడ్ నుంచి దత్తయ్యపల్లి వరకు రహదారి, చిట్యాల నుంచి చిట్యాల తాండవరకు రహదారి, పిడబ్ల్యుడి రోడ్డు నుంచి కిష్టగిరి వరకు రోడ్ల పునరుద్ధరణ పనులు జరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ రహదారుల పునరుద్ధరణతో గ్రామాల మధ్యన రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుకుందాం





### - మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యూకేటర్ ప్రసాద్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మాదక ద్రవ్య రహిత జిల్లాగా జయశంకర్ భూపాల పల్లిని మార్చుకునే బాధ్యత అందరిపై ఉందని మిషన్ పరివర్తన్ కమ్యూనిటి ఎడ్యూకేటర్ ప్రసాద్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు "మిషన్ పరివర్తన్" కార్యక్రమాన్ని మంగళవారం కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని తెలిపారు. మన అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఈ దిశగా కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక సామాజిక ప్రభావాలపై విద్యార్థులకు వివరిం చారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే లి100, 14446, లి1908లి నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం మహిళ సాధికారత సిబ్బంది అనూష, "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మరియు మహిళా సాధికారతపై చర్చించారు. పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్‌గా గోలి శ్రావణి రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం) :** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ గా గాలి శ్రావణి రెడ్డిని నియామకం అయింది . నకిరేకల్ నియోజకవర్గ నార్కట్ పల్లి మండ లం షాపల్లి గ్రామానికి చెందిన గోలి శ్రావణి రెడ్డిని జిల్లా చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ , , చామల కిరణ్ కుమార్ రెడ్డి పా ర్లమెంట్ సభ్యుల అనుమతితో ని యామక పత్రం మంగళవా రం శాసనసభ్యులు .ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తన ని యామకానికి సహకరించిన నల్ల గొం డ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెం కటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్ల మెంట్ సభ్యులు, శాసనసభ్యులు , రాష్ట్ర చైర్మన్ మధు యాష్కి గౌడ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ మ హిళా అధ్యక్షురాలు శంబుల ఉష శ్రీ కాంత్ గౌడ్, పున్న రామలింగం కేం ద్ర ప్రభుత్వ చేనేత బోర్డు మాజీ స భ్యులు. తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, టిపిసిసి డెలికేట్ నెంబర్ మరియు చామల శ్రీనివాస్ టి పి సి సి మేనిఫెస్టో నెంబర్,మే రెడ్డి రాహుల్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ నల్లగొండ రమేష్ నేత జాతీయ కాం గ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ ప్రచార కమిటీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పో కల దేవదాసు, బొప్పని యాదగిరి, బత్తుల ఉషయ్య, జెరిపోతుల భర త్ గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, పర్వతం వేణు, ప్రజ్ఞాపురం సత్యం, మేడబోయిన నాగరాజు యాదవ్, మహేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు

### కన్నతల్లి కర్కశత్వం, పిల్లలను చంపి ఆత్మ హత్య

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 21 (నినాదం) :** కన్నతల్లి తన పిల్లలను ఇద్దర్ని చంపి తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్తే నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లిలో వివరాల్లోకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా జనకాల గ్రామానికి చెందిన కుంచాల రమేష్, భార్య నాగలక్ష్మి (27), పిల్ల లు మోహన్ సాయి (0 9), అవంతిక (7)లతో కలిసి సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం కొండమల్లేపల్లికి వలస వచ్చారు. అయి తే భర్త రమేష్ మద్యపానానికి బానిస కావడం వల్ల కొంతకాలంగా వారి దాంపత్య జీవితంలో కలహా లు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు.ఈ గొడవలు తరచుగా జరిగేవి కావడంతో ఆ ఇంట్లో ప్రశాంతత కరు వైంది.?ఆదివారం రాత్రి కూడా భా ర్యాభర్తల మధ్య తీవ్రమైన గొడవ జరిగింది. ఈ క్రమంలో భర్త కుంచాల రమేష్ కోపంతో ఇంటి నుంచి బ యటకు వెళ్లిపోవడమే కాక తన మొబైల్‌ను స్విచ్ ఆఫ్ చేసు కు న్నాడు. భర్త తీరు తాగుడుతో నిత్యం ఎదురవుతున్న కష్టాలు భవి ష్యత్తు పై ఏర్పడిన అభద్రతాభావం చివర కు నాగలక్ష్మి తీవ్ర మన స్తాపానికి దారి తీసింది. ?ఆ క్షణంలో ఏం చేయాలో పాలు పోక ఆ త ల్లి క్షణికావేశంలో తీవ్ర నిర్ణయం తీసుకుంది.అనుకున్న విధంగా ముందుగా తన ఇద్దరు పిల్లలు మోహన్ సాయి, అవంతికలను చం పేసింది. ఆ తర్వాత తాను కూడా ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. సోమవా రం ఉద యం ఎంతకీ తలుపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చిన స్థాని కులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచా రం అందుకున్న కొండమల్లేపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలా నికి చేరుకున్నారు. వారు తలుపులు పగల గొట్టి చూడ గా నాగలక్ష్మి ఆమె ఇద్దరు పిల్లలు వి గతజీవులై పడి ఉన్నారు. ఈ దృశ్యం చూసి న ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టుకున్నారు. పోలీసులు మృతదే హాలను స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం ని మిత్తం దేవరకొండ ప్రభు త్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నారు.మద్యానికి బా నిసైన ఒక వ్యక్తి నిర్లక్ష్యం రెండు పసిప్రాణాలతో సహా ఒక కుటుంబాన్నే బలితీసు కోవడంతీవ్ర సంచలనం రేకెత్తించింది.

### ప్రశాంతి హెచ్‌పి
## పెట్రోల్ బంకులో తనిఖీలు



**అమల్లూర్ అక్టోబర్ 21 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో మంగళవారం జిల్లా డిసిఎస్ఓ ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ, హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటివల పెట్రోల్ బంకులో ఓ వినియోగదారుడు తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కొట్టించేందుకు తాడిచెర్ల ప్రశాంతి హెచ్ పి బంకులోకి వెళ్లగా సిబ్బంది ట్యాపరింగ్ చేస్తూ దొరికిపోవడంతో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయం పై పలు పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితం అయిన విషయం తెలిసిందే. కాగా స్పందించిన అధికారులు బంకుల్లో పెట్రోల్ నాణ్యత, తూనికలు, ఉచిత సౌకర్యాలైన గాలిపంపు, మంచినీరు, టాయిలెట్స్ తదితర వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. పూర్తి నివేదికను డిసిఎస్ఓకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా వినియోగదారులకు కనీస సౌకర్యాలు అందజే యకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బంకు పై చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పోలీస్ అమరుల వారోత్సవాల్లో రక్తదానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** పోలీస్ అమరుల వారోత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం మహాముత్తారం మండలానికి చెందిన మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్ రక్తదానం చేశారు. రమేష్ తో పాటు మహాముత్తారం మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

### తెలంగాణ రైజింగ్ 2047
## సిటిజన్ సర్వేను సక్సెస్ చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలు వైన సమాచారాన్ని అందిచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచ నలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నం దున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్‌ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదరికం చదువుకు అడ్డంకి కాదు

### కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు
### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ అక్టోబర్ 21 (నినాదం) :** చదువుకు పేదరికం అడ్డంకి కాదు అని కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడమండలం గూడూరు చెందిన ఇరుగంటి లింగమ్మ,చిన్న మట్టయ్య దంపతుల కుమారుడు నాగరాజు ఇటీవల జరిగిన గ్రూప్ 2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి,ఎంపీఓ ఉద్యోగాన్ని దక్కించుకున్నందుకు శాలువాతో కపి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతుప్రతిభ ఉన్న పేద విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలని ఆయన కోరారు. పేద కుటుంబం నుంచి వచ్చిన నువ్వు ఉద్యోగ బాధ్యతలలో పేదల పక్షాన నిలబడి సేవలందించాలన్నారు.పేద విద్యార్థులకు నియవంతు సహాయ సహకారాలు అందించాలనీ ఆయన కోరారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో స్థానికులతో కలిసి దీపాలు వెలిగించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శ్రేయస్సు, సామరస్యం నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు



కట్టబోయిన రామలింగం యాదవ్. ఉట్లపల్లి సర్పంచ్ తక్కల్లపల్లి శ్రీనివాస్. నూకపంగా మధు. కొండేటి సుభాష్. అమరారపు రాంబాబు తదితరులున్నారు

## నిరాధారమైన వార్తను రాశారంటూ పోలీసులకు జర్నలిస్టు ఫిర్యాదు

**కోదాడ, అక్టోబర్ 20(నినాదం):** నిరాధారమైన వార్తను రాసారని, వార్త రాసిన విలేకరిపై, సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన మరో విలేఖరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలానికి చెందిన ఓ సీనియర్ జర్నలిస్టు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓ పత్రికలో ఎటువంటి ఆధారాలు లేకుండా వార్త కథనం ప్రచురించారని, వాట్సప్ గ్రూపులలో కూడా ఫార్వర్డ్ చేశారని, ఆ వార్త కథనం నా ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందన్నారు. పూర్తిస్థాయిలో విచా రణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనట్లుగా జర్నలిస్టు తెలిపారు... ఈ అసత్య వార్త కథనంపై న్యాయపరంగా వెళుతున్నట్లుగా తెలిపారు.

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్ళీ తెరమీదికి తీసుకువచ్చాం

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21(నినాదం) :** మరుగున పడ్డ తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును మళ్లీ తెర వెతికి తెచ్చామని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండ లంలోని డబ్బా గ్రామం రైతు వేదికలో మంగళవారం 83 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు ప్రత్యేకించి సిర్పూర్ నియోజకవర్గానికి కేసిఆర్ ప్రభు త్వం తీరని అన్యాయం చేసిందని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. మరుగున పడిపో యిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్ళీ తాను అసెంబ్లీలో పలు సందర్భాల్లో లేవనెత్తి తెర మీదకు తెచ్చానని అన్నారు . మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని తెలిపారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు విషయంలోనే కాకుండా జాతీయ రహదారి నిర్మాణం విషయంలో కూడా తను చొరవ తీసుకున్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ఆరు వేల కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులు





ఆగిపోయాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే పనులు మొదలుపెట్టి వర్షాలు పడే లోపు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని హితవు పలికారు. అనంతరం ఆయన మండలంలోని గంగాపూర్, రణవెల్లి గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ. 20 లక్షలతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. కర్జల్లి, గూడెం రోడ్డు మరమ్మతు పనులను ఆయన అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఏడీఏ మనోహర్, వ్యవసాయ శాఖ అధికారి కార్తీష, హౌసింగ్ ఏఈ సాహిల్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు డోకే రాము, కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసిలు దుర్గం మోతిరాం, చాప్లీ రోజా, భాజపా నాయకులు సుధాకర్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సుల్తానాబాదు నివాసి మేర్గు సుగుణమ్మ గుండెపోటుతో మృతి

**నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు**

**అభినందనలు తెలిపిన పట్టణ ప్రముఖులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 21(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గాంధీనగర్ ని వాసి మేర్గు.సుగుణమ్మ గుండపోటుతో సోమవా రం రాత్రి మృతి చెందగా బాధలో ఉండి కూడా, నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుమారుడు మెరుగు శ్రీనివాస్, మెరుగు యాదగిరి కుటుంబ సభ్యులకు, అవగా హన కల్పించారు.పుట్టెడు దుఃఖంలో కూడా స్పం దించి నేత్రాలను దానం చేయడానికి అంగీకరించ గా, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డా క్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషి యన్ గాజుల సతీష్ సహ కారంతో సేకరించి హైదరాబా దుకు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసా దించిన కుమారుడు కోడలు మేర్గు మాధవి శ్రీనివాస్, జ్యోతి యాదగిరి,కూతుర్లు అల్లుండ్ల కు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్న య్య, గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ అనుమాల అ రుణ బాబూ రావు, మాజీ వార్డు సభ్యులు ఆ మీర్ శెట్టి తిరుపతి, గాంధీనగర్ యువత పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్య వాదాలు తెలిపారు.

**మేర్గు సుగుణమ్మ మృతికి నివాళులర్పించిన జిల్లా పద్మశాలి సంఘం..**

జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాం మూ ర్తి, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, మం డల అధ్యక్షుడు గుండా మురళి, పోపా జిల్లా ప్రధా న కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, మిట్టపల్లి ప్రవీణ్ కు మార్ లు సుగుణమ్మ పార్థీవ దేహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జిల్లా ప ద్మ శాలి సంఘం అధ్యక్షుడు, స్థానిక పాత్రికే యు డు మెరుగు యాదగిరి, శ్రీనివాస్ కుటుంబ సభ్య లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**సుల్తానాబాద్, అక్టోబర్ 21(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో స్వర్గీ య గర్రెపల్లి పురుషోత్తం రావు మాజీ సర్పంచి 3 1వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గర్రెపల్లి లోని ప్రాథమిక దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషో త్తం రావు అభిమానులు కన్న కొమురయ్య గౌడ్, బొల్లం లక్ష్మణ్,మాజీ సర్పంచి రవీందర్ రావు, సిం గిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్ పలువురు ఉన్నారు.

# సింగరేణి ఆస్పత్రి నిర్లక్ష్యపు పరాకాష్ట

**బీజేపీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్**

**గర్భంలోనే శిశువు మృతి**





**గోదావరిఖని అక్టోబర్ 21 (నినాదం):** గోదావరిఖని సెవెన్ ఎల్ బి కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు కొంపెల్లి లింగయ్య తన కూతురు సుప్రియను డెలివరీ కోసం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జాయిన్ చేయడం జరిగింది. తనకు ఉమ్మనీరు పోతుందని ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోని వైద్యులు స్కానింగ్ కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి రిఫర్ చేయగా గర్భంలోనే శిశువు మరణించింది అని తెలిసింది. సింగరేణి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వారి కుటుంబ సభ్యులతో ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ చాంబర్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఒకే కుటుంబం-ఒకే లక్ష్యం అని చెప్పే సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాల పట్ల వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని, కనీసం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆల్రెడీ 15 లక్షల రూపాయల వ్యయంతో స్కానింగ్ మిషన్ ఉండి కూడా రేడియాలజిస్ట్ ని నియమించకుండా ప్రైవేట్ హాస్పిటల్స్ కు కార్మికులను పంపడం సింగరేణి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని, మాతృత్వం ప్రతి తల్లికి ఒక వరమని, అలాంటి మాతృత్వాన్ని చిదిమేసిన సింగరేణి వైద్యుల నిర్లక్ష్యానికి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా నేపథ్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అంబిక దిగివచ్చి సింగరేణి డ్యూటీ డాక్టర్ మరియు గైనకాలజిస్ట్ ఇద్దరిపై సస్పెన్షన్ కు సిఫారసు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా సంఘటన గురించి తెలుసుకున్న ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ , వన్టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, హాస్పిటల్ కి రాగా వారికి సంబంధిత డాక్టర్ల నిర్లక్ష్యాన్ని వివరించి, వెంటనే రేడియాలజిస్ట్ డాక్టర్ ను నియమించాలని కార్మికుల పక్షాన వివరించడం జరిగింది.జిఎం లలిత్ కుమార్ స్పందించి డైరెక్టర్ పర్సనల్ తో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే రేపటినుండి రేడియాలజిస్టులు హైర్ చేసుకోవాలని హాస్పటల్ సూపర్డెంట్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బిడ్డను కోల్పోయిన ఆ మాతృమూర్తికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కొండపర్తి సంజీవ్ అన్నారు.

## కేసీఆర్ ద్వారా ఆశీస్సులు జన్మదిన శుభాకాంక్షలు పొందిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ను వివేకానంద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెసిఆర్ ఎమ్మెల్యే వివేకానందకు శుభాశీస్సులు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## తహసీల్దార్ ఉమాకు ఘన సన్మానం



**మహేశ్వరం, అక్టోబర్ 21 (నినాదం):** చారకొండ మండలంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ఉమా ని, లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, సమితి సభ్యులు కలిసి తహసీల్దార్ ఉమా పూలమాలలు వేసి, శాలువా కప్పి, మిఠాయిలు తినిపిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో ప్రజలకు న్యాయం, సేవలలో పారదర్శకతతో ముందుకు సాగి, అందరి మనసులో వెలుగుగా నిలవాలని ఆకాంక్షించారు. ఉమా కూడా అందరి ఆశీస్సులు, సహకారంతో సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ రామావత్, సాయికుమార్, రవికుమార్, రుప్ సింగ్, హరి నాయక్, సారీరం, జుమ్లా నాయక్, గోపాల్, దేవ్, కమలాకర్, చందు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, యువకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఆశ్రమ పిల్లలకు పటాకులు, స్వీట్స్ పంపిణీ

**ఆశ్రమ పిల్లలతో కలిసి దీపావళి వేడుకల్లో**

**పాల్గొన్న డ్యాన్సర్ వర్షిణి వరుమణి**

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**




**గోదావరిఖని అక్టోబర్ 21 (నినాదం) :** దీపావళి పండుగ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమం లో ఉన్న నిస్సహాయ పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పటాకులు, స్వీట్స్ పంపిణీ చేశారు. సోమవారం రాత్రి ఆశ్రమం లోని పిల్లలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ దీపావళి పటాకులు కాలుస్తూ వేడుకలు జరుపుకోవడం జరిగిందని అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు వివిధ పండుగల పర్వదినాల్లో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి వారికి తల్లితండ్రుల లేని లోటును భర్తీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆశ్రమం లో ఉన్న పిల్లలు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గోదావరిఖని కి చెందిన డ్యాన్స్ మాస్టర్ సర్వేష్ తో పాటు డ్యాన్సర్ వర్షిణి కూడా పాల్గొని పిల్లల మధ్య దీపావళి వేడుకలు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్ లు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పోలీసులు యువతకు స్ఫూర్తి

**మహా రక్తదానంతో వందల మంది ప్రాణాలకు రక్షకులయ్యారు**

**ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌కు నిమ్స్ డైరెక్టర్ సన్మానం**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** శాంతిభద్రతల పరిరక్షణలో నిర్విరా మంగా సేవలంది స్తోన్న నగర పోలీసు లు మహా రక్తదానంతో వేలాది మంది ప్రాణాలకు రక్షకులయ్యారని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప కొనియాడారు. మంగళవారం నిమ్స్ ఆసుపత్రిలో అదనపు సూపరింటెం డెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌తో కలిసి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌ను సన్మా నించారు. పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల ఠాణాలో మహా రక్తదానం ఏర్పాటు చేయగా 412 మంది స్థానికులు పాల్గొ ని రక్తదానం చేశారు. ఇందులో 146మంది నిమ్స్ బ్లడ్ బ్యాంకుకు రక్తాన్ని అందజేశారు. వీరి రక్తం వేలాదిమంది ప్రాణాల్ని నిలుపుతుందని, నేటి యువతకు స్ఫూర్తినిచ్చేలా ఇలాంటి కార్య క్రమాలు ఏర్పాటు చేయడం సీఐ మల్లేశం సామాజిక సేవా దృక్పథానికి నిదర్శనమని నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ అభినందించారు. ప్రస్తుతం అత్యవసర కేసులు, అవయవ మార్పిడీ సమయం లో రక్తం కొరత ఇబ్బందిగా మారుతోందన్నారు. జీడిమెట్ల పోలీసులు స్ఫూర్తితో యువత రక్తదా నానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు చాలామంది భయపడుతుంటారని ఒక్కసారి చేస్తే దాని విలువ తెలిసి ప్రతీసారి నిలబడేందుకు చాలా మంది ముందుకొస్తుంటా రన్నారు. ఆ భయాన్ని పోగొట్టేందుకు, రక్తదానం విలువ చెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించా మన్నారు. 412 మంది ముందుకొచ్చి రక్తదానం చేశారని, ఇందులో ఎక్కువ మంది మొదటిసారి దాతలే ఉన్నారన్నారు. ఈ రక్తనిల్వల్లో నిమ్స్ కి 146 యూనిట్లను, మిగతావి తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ కి అందజేసినట్లు సీఐ వివరించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేం

**విధినిర్వహణలో అమరులైన పోలీసుల**

**త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**










**గోదావరిఖని అక్టోబర్ 21 (నినాదం):** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఏన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికా రులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నిజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతంలో శ్రీనివాస్ గౌడ్ దంపతులు

**దైవ కార్యం మానసిక ప్రశాంత మానవ మనుగడ కు నాంది**

**టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**మహేశ్వరం, అక్టోబర్ 21 (నినాదం) :** దీపావళి పండుగ సందర్బంగా సుబ్రహ్మణ్యం నగర్ కాలనీ లో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పద్మశ్రీ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో జయప్రకాశ్ జైన్ ప్రభావతి దంపతులు లక్ష్మమ్మ, సుదర్శన్ కరుణశ్రీ, రాజు, రవి, రాజేష్, సురేందర్, జగన్, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుక దేవి,కల్పనా దేవి, హేమ,శిరీష,సాధన, ఫలానీష్, సుగంధ్, అభి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన విభాగం, డివిజన్ అధ్యక్షులు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి దండమూడి ఎమ్మెల్యే నివాసంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాలు అందించడంలో ఎమ్మెల్యే పాత్ర విశేషం. ఆయనకు చిరకాల ఆయురారోగ్యాలు కలగాలని, మరింత ప్రజా సేవ చేసే అవకాశాలు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఎమ్మెల్యే ఈ సన్మానం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సేవలో ఎప్పటికప్పుడు ముందుండి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కాప్రా, అక్టోబర్ 21 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ దీపావళి పండుగ సందర్భంగా హెచ్ బీ కాలనీ ఫేజ్-1 బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవేందర్ కుమార్ పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన మిఠాయిల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ దేవేందర్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫేజ్-1 అధ్యక్షులు శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్, చక్రవర్తి, పూస రమేష్ మరియు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వ పాలన

### కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**పాలేరు అక్టోబర్. 21(నినాదం):** కూసుమంచి:పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్నదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి కూసుమంచి మండలంలోమంగళవారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ. 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు రూ. 3 కోట్లతో మంజూరు చేశామని,త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో రూ. 34 లక్షలతో అంతర్గత సీసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి రూ. 5 లక్షలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో మొత్తంగా రూ. 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ధర్మతండ గ్రామంలో రూ. 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని,వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని,రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి రూ. 46 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి రూ. 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి,పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని,రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా,ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని,మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని,పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు.

పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.







# రియాజ్ ఎన్‌కౌంటర్ కేసులో విచారణ జరుగుతుంది

### ప్రమోద్ కుటుంబానికి సీఎం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా
### పొరుగు జిల్లా అధికారికి విచారణ బాధ్యతలు అప్పగించాం
### డీజీపీ శివధర్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21 (నినాదం) :** పోలీసు శాఖలో విధి నిర్వహణలో భాగంగా జరిగిన రియాజ్ ఎన్ కౌంటర్ పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో డీజీపీ విలేకరులతో మాట్లాడుతూ ప్రమోద్ కుటుంబానికి పోలీసు శాఖ తరపున సానుభూతి ప్రకటించారు. ప్రమోద్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారని, వాటిని కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు. ప్రమోద్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల స్థలం ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. ప్రమోద్ ను హత్య చేసిన రియాజ్ ఎన్ కౌంటర్ కేసు విచారణ జరుగుతుందన్నారు. విచారణ బాధ్యతలను పొరుగు జిల్లా అధికారికి అప్పగించినట్లు డీజీపీ పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన 65 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టులు నిర్భయంగా లొంగిపోవాలని కోరారు. పోలీసు, రెవెన్యూ, మీడియా ఆధ్వర్యంలోనూ వారు లొంగిపోయినా ప్రభుత్వం తరపున అందజేయాల్సిన రివార్డును అందిస్తామని తెలిపారు. ఇప్పటికే దండకారణ్యంలో పని చేస్తున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డీఐజీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీసు కమిషనర్ సాయిచైతన్యలు పాల్గొన్నారు.

# కృష్ణయ్యను కలిసిన జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ లక్ష్మి నారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పోతన్ కర్ లక్ష్మీనారాయణ మంగళవారం కలిశారు. హైదరాబాద్ లోని నల్లకుంటలోగల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి, నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ పక్షాన సన్మానించడం జరిగింది. ఈ నెల 18న నిర్వహించిన తెలంగాణ బంద్ విజయవంతం విషయమై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. భవిష్యత్తులో చేపట్టబోయే బీసీ ఉద్యమ కార్యాచరణను వివరించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం కోసం జరుగుతున్న రిజర్వేషన్ల పోరాటంలో నిజామాబాద్ జిల్లా ముందంజలో ఉందని, అఖిలపక్ష పార్టీల, ప్రజా, బీసీ, కుల, ఎస్సీ, ఎస్టీ సంఘాల మద్దతుతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు బీసీ బంద్ లో పాల్గొన్నారని, రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. నిజామాబాద్ బీసీ జేఏసీ కార్యాచరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కృష్ణయ్య, రాబోయే



ఉద్యమ రోజుల్లో నిజామాబాద్ వస్తానని, అక్కడే నిరసనల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కార్యదర్శి సుభాష్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## మెగా ఫ్యాన్స్ కోసం భారీ త్యాగం..

### అప్పుడు బాలయ్య, ఇప్పుడు నాని ?

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరో రామ్ చరణ్, నానిలకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. మెగాస్టార్ చిరంజీవి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలోకి వచ్చిన రామ్ చరణ్, ఆ తర్వాత తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇటు అసిస్టెంట్ దర్శకుడిగా పని చేస్తూ స్టార్ హీరోగా మారిపోయారు నాని. ఇప్పుడు కొన్ని సినిమాలకు నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. అలాంటి వీరిద్దరి మధ్య పోటీ నెలకొంది. నాని నటించిన 'ది ప్యారడైజ్' , రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా ఒకే రోజు రిలీజ్ కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వాస్తవానికి 'ది ప్యారడైజ్' సినిమాను వచ్చే ఏడాది మార్చి 26వ తేదీన రిలీజ్ చేసేందుకు ప్రకటన విడుదలైంది. అటు రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా మార్చి 27వ తేదీన రిలీజ్ కానున్నట్లు తెలిపారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు మాత్రం ఒకరోజు ముందుగానే అంటే మార్చి 26వ తేదీన పెద్ది రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు నిన్న వెల్లడించారు. దీంతో ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాలు రాబోతున్నట్లు చర్చ జరుగుతోంది. అలా అయితే రెండు సినిమాలకు నష్టం జరుగుతుందని, అందులో ఒకరు డ్రాప్ అవుతారని టాలీవుడ్ ఇండస్ట్రీ లో చర్చ మొదలైనట్లు సమాచారం. మెగా అభిమానుల కోసం హీరో నాని వెనక్కి తగ్గుతాడని అంటున్నారు. మార్చిలో కాకుండా ఏప్రిల్ మొదటి వారంలో తన 'ది ప్యారడైజ్' సినిమాను నాని రిలీజ్ చేసుకుంటాడని టాక్ వినిపిస్తోంది. మొన్న ఏజీ సమయంలో కూడా నందమూరి బాలయ్య అఖండ 2 సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు అదే మెగా అభిమానుల కోసం నాని కూడా వెనక్కి తగ్గే అవకాశాలు ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## శిష్యులతో సుకుమార్ భారీ ప్లానింగ్..

### ఏకంగా ఇద్దరు యువ హీరోలతో !



టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్ గురించి తెలియని వారు ఉండరు. పుష్ప సినిమాతో ప్రపంచ స్థాయికి ఎదిగిన దర్శకుడు సుకుమార్. స్మగ్లింగ్ పై సినిమా తీసిన కూడా జనాలు ఎగబడి చూశారు. అంత అద్భుతంగా కథ రాస్తాడు సుకుమార్. అయితే అలాంటి సుకుమార్ రైటింగ్స్ లో రెండు కొత్త సినిమాలు రాబోతున్నాయట. ఈ మేరకు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సుకుమార్ తన ఇద్దరు శిష్యులతో ఈ సినిమాలు చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇందులో కిరణ్ అబ్బవరంతో ఒక సినిమా ఫైనల్ అయిందని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. దీనికి సుకుమార్ శిష్యులు వీరా దర్శకత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త కుర్రాడు సుమంత్ ప్రభాస్ తో మరో సినిమా కూడా ఓకే చేశారట. దీనికి మాధురి అనే అమ్మాయి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఈమె కూడా సుకుమార్ శిష్యురాలే కావడం గమనార్హం. ఈ సినిమాలన్నీ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ లోనే రాబోతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ రెండు సినిమాలు కూడా ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రొడక్షన్ లోనే వస్తాయని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అటు ఇప్పటికే సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు, చరణ్ హీరోగా పెద్ది సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. దీంతో సుకుమార్ శిష్యులే ఇండస్ట్రీని వెళ్తున్నారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

## నాని-సుజిత్ సినిమాలో హీరోయిన్ ఫిక్స్

నేచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మంచు మోహన్ బాబు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల నాని ఓ భారీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా సుజీత్, నాని కాంబోలో రాబోతుంది. 'బ్లడీ రోమియో' పేరుతో రాబోతుండగా.. మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఈ చిత్రాన్ని వెంకట్ బోయపల్లి నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కూడా మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో.. తాజాగా, ఈ మూవీకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం డైరెక్టర్ రుక్మిణి వసంత్, పూజా హెగ్డేలతో చర్చలు జరిపినప్పటికీ బుట్టబొమ్మనే కన్ఫర్మ్ చేసినట్లు టాక్. ఇక పూజా హెగ్డేను స్టోరీ నచ్చడంతో నటించేందుకు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక నాని-పూజా కాంబోలో రాబోతున్న మొదటి ప్రాజెక్ట్ కావడం విశేషం. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాపై భారీ అంచనాలు పెరిగిపోయాయి. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఈ సారైనా ఈ అమ్మడుకి లక్ కలిసొచ్చి హిట్ అందుకుంటుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




## ఏం జరిగినా తల ఎత్తుకుని ఉండు.. ఆత్మవిశ్వాసం కోల్పోకు



టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టీవ్‌గా కనిపిస్తారు. రోజూ ఉదయం ఎక్స్ వేదికగా మోటివేషన్ కొటేషన్స్ పోస్టు చేస్తుంటారు. తాజాగా ఇవాళ కూడా ఓ ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. "ఏం జరిగినా తల ఎత్తి ఉండు.. ఆత్మవిశ్వాసం కోల్పోకు. నొప్పిగా ఉన్నా సరే భరించు.. ఈ క్షణం నీ జీవితాన్ని నిర్ణయించదు.. ఏమి సాధించగలమో దానిపై దృష్టి పెట్టు.. నీ కలల్ని నమ్ము, నీ ప్రయాణాన్ని నమ్ము.. ఒక్క రోజు వస్తుంది.. నువ్వు తప్పకుండా గెలుస్తావు" అని బండ్ల గణేష్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నటుడిగా అనేక సినిమాలు చేసి సక్సెస్ అయిన బండ్ల గణేష్ ఇటీవల దీపావళి సందర్భంగా ఘన పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమ ప్రముఖులు, కొంతమంది రాజకీయ నేతలు హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి , శ్రీకాంత్, వెంకటేష్ వంటి సీనియర్లతో పాటు తేజ సజ్జా, సిద్ధు జొన్నలగడ్డ, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ యంగ్ హీరోలు, ప్రముఖ నిర్మాతలు, దర్శకులు ఈ పార్టీకి హాజరయ్యారు. దీపావళి పండగ సందర్భంగా ఆయన తన ఇంట్లో ఇచ్చిన పార్టీ టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది.

# ఆ డైరెక్టర్‌తో ఈషా రెబ్బ రిలేషన్..?

తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ గురించి తెలియని వారు ఉండరు. 2012 సంవత్సరంలో లైఫ్ ఈజ్ బ్యూటీ ఫుల్ సినిమాతో మెరిసిన ఈ అందాల తార పలు సినిమాల్లో హీరోయిన్ గా కూడా ఛాన్స్ కొట్టేసింది. పెద్ద హీరోయిన్ గా పేరు సక్సెస్ కాలేకపోతున్న ఈశా రెబ్బ, చిన్న పాత్రలు వచ్చినా చేస్తోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, అరవింద సమేత వీర రాఘవ లాంటి సినిమాలలో సైడ్ హీరోయిన్ పాత్రలు చేసి మెప్పించింది. అయితే అలాంటి ఈషా రెబ్బ ఈ మధ్యకాలంలో పిట్టకథలు, 3రోజెస్ లాంటి వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఇది ఇలా ఉండగా తాజాగా ఈషా రెబ్బ గురించి ఓ సంచలన విషయం బయటకు వచ్చింది. దీపావళి సందర్భంగా దర్శకుడు తరుణ్ భాస్కర్ తో ఈషా రెబ్బ మెరిశారు. దీపావళి టపాకాయలు పేల్చుతూ సందడి చేశారు. విశ్వక్ సేన్ ఇంట్లో ఈ దీపావళి వేడుకలు జరిగినట్లు తెలుస్తోంది. దీంతో విశ్వక్ సేన్ ఇంటికి తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ కలిసి వెళ్లారు. దీంతో వీళ్లిద్దరూ క్లోజ్ గా కనిపించిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలోనే తరుణ్, ఈషా రెబ్బ మధ్య రిలేషన్ ఉందని సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని మరికొందరు అంటున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో ఈషా రెబ్బ త్వరలో కొత్త సినిమా చేయబోతున్నారని, అందుకే అతనితో వెళ్ళినట్లు చెబుతున్నారు



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787